నాడు- నేడు భూమి పూజ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తుందని కార్పొరేటర్ సూర్యనారాయణ, ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నాగ మల్లికా, వైసీపీ నాయకులు శివకేశవ లు అన్నారు. 25 వ డివిజన్ కార్పొరేటర్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం కడప 20వ వార్డు గాండ్ల వీధిలోని నగరపాలక ప్రాథమిక పాఠశాలలో నాడు-నేడు పనులను ప్రారంభించారు. పాఠశాలకు రెండు అదనపు తరగతులకు కేటాయించడం ద్వారా వాటికి సంబంధించిన పనులను త్వరితగదను పూర్తి చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాసిన్ బేగం, సురేష్ రెడ్డి సచివాలయ సిబ్బంది రఫీ, సీఆర్పి కృష్ణ పాల్గొన్నారు.

20న జిల్లాస్థాయి నృత్య పోటీలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆరోగ్యమే మహా భాగ్యం. ఆయురారోగ్యాలతో మనిషి జీవితం కొనసాగాలంటే శారీరక శ్రమ అవసరం. అందుకనే దేశ ప్రధాని మోడీ కళ నృత్యం లో క్రీడలను కూడా అంతర్భాగం చేశారని ఏపీ డాన్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వై హరీష్, ట్రెజరర్ బాబు లు అభిప్రాయపడ్డారు. ఆదివారం స్థానిక భాగ్యనగర్ కాలని డాన్స్ కార్యాలయంలో మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల కడప జిల్లాస్థాయి నృత్య పోటీలు జరుగుతున్నట్లు వెల్లడించారు. డిసెంబర్ 27, 28, 29 తేదీలలో జాతీయ స్థాయి నృత్య పోటీలు తిరుపతిలో జరగనున్నట్లు తెలిపారు. జిల్లాస్థాయిలో ఎన్నికైన వారిని రాష్ట్రస్థాయిలో, రాష్ట్రస్థాయిలో ఎన్నికబడిన వారిని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నృత్య ప్రదర్శన పోటీలలో పాల్గొంటారని పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు జల్లి మధుసూదన్, సెక్రటరీ సురేంద్రా రెడ్డి ప్రోత్సాహంతో జిల్లా నుంచి 40 మంది మీరట్ లో జరిగిన పోటీల్లో పాల్గొనడం జరిగిందన్నారు. అక్కడ 13 గోల్డ్ మెడల్స్, 2 సిల్వర్ మెడల్స్ సాధించినట్లు వెల్లడించారు. ఈనెల 20న జరిగే జిల్లా స్థాయి నృత్య పోటీలలో 8 నుంచి ఆ పై స్థాయి వయసు ఉన్న వారు ఎవరైనా పాల్గొనవచ్చని పిలుపునిచ్చారు. వివరాలుకు 9398060270, 9059005490 సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఏపీ డాన్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు రాణా ప్రతాప్, శర్వాన్, సెక్రటరీ జివిస్ సూర్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ తేజస్విని గౌరవ అధ్యక్షులు రఘునాథ్, కడప సెక్రెటరీ రాజా పాల్గొన్నారు.

సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులుగా పి.చంద్రశేఖర్ ఎన్నిక

విశాలాంధ్ర-కడప రూరల్ : సీపీఐ రాష్ట్ర సమితి సమావేశాలు ఈనెల 4, 5 తేదీలలో విజయవాడ లో జరిగాయని ఈ సమావేశంలో కడప జిల్లాకు చెందిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమలాపురం ఏరియా కార్యదర్శి పి. చంద్రశేఖర్ ను సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఆదివారం కమలాపురం లోని స్థానిక విలేకరుల తో మాట్లాడుతూ 1995 నుండి విద్యార్థి దశ నుండి విద్యార్థి ఉద్యమ నాయకుడిగా ఏఐఎస్ఎఫ్ లో కీలకంగా పనిచేసి ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా జిల్లా టెక్నికల్ కన్వీనర్ గా పనిచేస్తూ 1998లో సిపిఐ సభ్యత్వం స్వీకరించి 2000 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడిగా ఏఐటీయూసీ కమలాపురం ఏరియా కార్యదర్శిగా దళిత కులపోరాట సమితి జిల్లా అధ్యక్షుడిగా పనిచేసి అలాగే కమలాపురం నియోజకవర్గం లోని వీరపునాయనపల్లె మండలం యు రాజుపాలెం గ్రామానికి చెందిన కమ్యూనిస్టు పార్టీ కుటుంబంలో జన్మించి 1949లో జరిగిన పోలీసు కాల్పుల్లో అమరుడైన కామ్రేడ్ వెంకటరామయ్య వారసత్వంగా కమ్యూనిస్టు పార్టీలో నమ్మిన సిద్ధాంతాల కోసం నిక్కచ్చిగా నిజాయితీగా పనిచేసిన ఘనత ఉందని రాష్ట్ర సమితికి ఎన్నికైన మొట్టమొదటి కార్యకర్తగా చంద్రశేఖర్ ఎన్నిక పట్ల యువరాజుపాలెం గ్రామ ప్రజలు, కార్యకర్తలు కార్మికులు హర్షం వ్యక్తం చేశారని తెలిపారు. ఆయన సేవలను గుర్తించి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుగా ఎన్నుకున్నందుకు సిపిఐ రాష్ట్ర సమితికి ఆయన ఎన్నికకు సహకరించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి. ఓబులేసు, గుజ్జుల ఈశ్వరయ్య, సిపిఐ కడప జిల్లా కార్యదర్శి గాలి చంద్రలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

చంద్రబాబు నాయుడుని కలిసిన ఖాదర్ బాషా

విశాలాంధ్ర - కమలాపురం : ఈనెల మూడో తేదీన మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అధ్యక్షులు కింజారావ్ అచ్చెన్నాయుడులు కడప జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాషా ఇరువురిని కలిసి మర్యాదపూర్వకంగా పూల దండలు శాలవాలతో ఘనంగా జాతీయ నాయకులను రాష్ట్ర అధ్యక్షులు సత్కరించారు. అంతకుముందే తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన రాష్ట్ర, పార్లమెంట్, మైనారిటీ కమిటీ నాయకుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షునిగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ముస్లిం సంప్రదాయ ప్రకారం ఘనంగా సన్మానించిన ఈ సందర్భంగా ఖాదర్ భాషా మాట్లాడుతూ టీడీపీ ముస్లిం మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఖాదర్ బాషా నాతోపాటు కమలాపురం నియోజకవర్గ మైనార్టీ నాయకులు కార్యకర్తలు. అహర్నిశలు మైనార్టీల కోసం సమస్యలపై పోరాటం చేస్తామని తెలిపారు. 2024 లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్వర్ణాంధ్ర రాష్ట్రంగా అందులో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతారని ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు.

టిడిపి రాష్ట్ర దివ్యాంగుల విభాగం ప్రధాన కార్యదర్శిగా శివశంకర్

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : కడప జిల్లా పోరుమామిళ్ల మండలానికి చెందిన పెద్ద చెన్నూరి శివ శంకర్ ను తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మంగళగిరిలోని టిడిపి జాతీయ కార్యాలయంలో టిడిపి రాష్ట్ర దివ్యాంగుల విభాగం ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక చేయడం జరిగింది.. అనంతరం శివకుమార్ నారా చంద్రబాబు నాయుడును శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో టిడిపి రాష్ట్ర దివ్యాంగుల విభాగం ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్న చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలుపుకుంటూ నా మీద నమ్మకంతో ఈ పదవి ఇవ్వడం చాలా గర్వంగా ఉందని ఆయన అన్నారు. అదేవిధంగా ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఎటువంటి మచ్చ రాకుండా 2024 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు కృషి చేస్తానని వారన్నారు.

బోగస్ ఓట్ల నమోదుపై విచారణ జరపండి

మండలిలో ప్రశ్నించే గొంతుక కావాలి- ఉద్యమ నేతలైన కత్తి, పోతులను గెలిపించండి

సీపీఎస్ రద్దు హామీని ప్రభుత్వం నెరవేర్చాలి: ఎస్టీయు అగ్రనేత రఘు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : నిబంధనలకు విరుద్ధంగా పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నమోదైన బోగస్ ఓట్లను వెంటనే తొలగించాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయు) రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం రీజనల్ కన్వీనర్ జీసీఎం రెడ్డి అధ్యక్షతన జరిగిన ఎస్టీయు కమలాపురం ప్రాంతీయ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా రఘు మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో అధికారులు నిబంధనలు గాలికి వదిలేశారని దుయ్యపట్టారు. ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలకు చెందిన ఉపాధ్యాయులు, లెక్చరర్లు మంజూరైన పోస్టులలో పనిచేస్తూ ఆరు సంవత్సరాలు ప్రావిడెంట్ పన్ను జమచేసి ఉండాలని ఆరేళ్లలో మూడు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసి ఉండాలని, జీతాలు, హాజరుకుసంబంధించిన ఆధారాలతో పాటు ఎన్నికల కమీషన్ నిర్దేశించిన అనెక్షర్-2 సమర్పించాలనే నిబంధనలు స్పష్టంగా ఉన్నప్పటికీ అధికారులు వాటిని పట్టించుకోకుండా కౌంటర్ సంతకాలు చేయడం దేనికి సంకేతమని ఆయన ఘాటుగా ప్రశ్నించారు. కౌంటర్ సంతకాల కోసం జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయంలో కానీ ఇంటర్మీడియేట్ ఆర్జెడీ కార్యాలయంలో కానీ ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి పరిశీలించిన పిదపనే కౌంటర్ సంతకాలు చేయాల్సి ఉండగా ఆ ప్రక్రియకు తిలోదకాలిచ్చి సంబందిత అధికారులు ఎక్కడో కూర్చుని సంతకాలు చేయడం ఎంతవరకు సబబని ఆయన ప్రశ్నించారు. ప్రైవేటు టీచర్లు, లెక్చరర్ల పేరిట వేలాది మంది దరఖాస్తులు చేసుకోవడం వాటిని అధికారులు ఆమోదించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. మేధావులు ఉండాల్సిన శాసనమండలిపై కార్పొరేట్ శక్తులు, రాజకీయ వాదులు దృష్టి సారించడం విచారకరమన్నారు. మండలిలో ప్రశ్నించే గొంతుకలు కావాలని ఆయన గుర్తుచేశారు. ప్రతి ఒక్కరు జరుగుతున్న పరిణామాలను గమనిస్తూ ఉద్యమ నేతలైన కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజులను గెలించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ను రద్దు చేయాలని పెండింగ్లో ఉన్న డీఏ బకాయిలు చెల్లించాలని నెలల తరబడి పీఎఫ్, ఏపీజీఎల్ఐ బకాయిలు, ఫైనల్ పేమెంట్లు, సరెండర్ లీవ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కాగా ఈ సమావేశానికి సంఘం జిల్లా అధ్యక్షులు పి.రమణారెడ్డి, రాష్ట్ర నాయకులు బాలగంగిరెడ్డి, గురుకుమార్, మహబూబ్బాష, రషీద్ఖాన్, శంకర్రెడ్డి, శ్రీనివాసులు, భాస్కర్, సుకుమార్, రామసుబ్బయ్య, సలీం, రామ్మోహన్, మురళీధర్రెడ్డి, కృష్ణయ్య, శివశంకర్రెడ్డి, షేక్ షావలి, గురప్ప, అన్వర్బాష, ఓబులేసు, విక్రమ్, కేసరి హాజరుకాగా కార్యక్రమంలో కమలాపురం, వీరపునాయునిపల్లె, ముద్దనూరు, ఎర్రగుంట్ల మండలాల సంఘం నేతలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఉభయ జిల్లాల బాడీ బిల్డింగ్ పోటీల బ్రోచర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఈ నెల 13వ తేదీన స్థానిక శంకరాపురం లోని స్కాట్ హాల్ లో జరిగే ఉభయ జిల్లాల బాడీ బిల్డింగ్ పోటీల బ్రోచర్ను శనివారం ఎ.పి. డిప్యూటి సి.ఎం. అంజాద్ బాష, నగర మేయర్ సురేష్ బాబు, మాజీ మంత్రి స్వర్గీయ ఖలీల్ బాష తనయుడు ప్రముఖ వైద్యులు డాక్టర్ సోహెల్ అవిష్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటి సి.ఎం. అంజాద్ బాష మాట్లాడుతూ ఉభయ జిల్లాల బాడీ బిల్డింగ్ పోటీలు కడప లో నిర్వహించడం సంతోషకర మన్నారు. బాడీ బిల్డర్లను ప్రోత్సహించే విధంగా లక్షా యాభై వేల రూపాయల నగదు బహుమతులు ప్రకటించిన ది కడప బాడీ బిల్డర్స్ అసోసియేషన్ ను ఆయన అభినందించారు. నగర మేయర్ సురేష్ బాబు మాట్లాడుతూ కడప నగరంలో బాడీ బిల్డింగ్ పోటీలు ఘనంగా నిర్వహించడం హర్షనీయమన్నారు. ది బాడీ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నూనె నాగేష్, షేక్ యూనుస్ బాష బాడీ బిల్డర్లను ప్రోత్సహించే విధంగా చర్యలు చేపట్టతం శుభ పరిణామం అన్నారు. ప్రముఖ వైద్యులు డాక్టరు సొహెల్ మాట్లాడుతూ బాడీ బిల్డింగ్ పోటీలకు తన వంతు సహకారం ఉందంటున్నారు. అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నూనె నాగేష్, షేక్ యూనుస్ బాష మాట్లాడుతూ ఈ పోటీలకు ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రముఖ సినీ నటుడు - రామ్ జగన్, టివి నటుడు కార్తీక్ ప్రసాద్, ఈ పోటీలకు న్యాయనిర్ణేతగా హీరో ప్రభాస్ ఫిట్ నెస్ ట్రైనర్, నేషనల్ రెఫరి ఈశ్వరరావు హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కార్పొరేటర్లు, యస్.యం.డి షఫీ, అజ్మాతుల్లా ఖాన్, వై.యస్.ఆర్.సి.పి. నాయకులు ఆదిత్య నరసింహా పుష్పక్ నాసీర్, బాడీ బిల్డర్లు విజయ్ కుమార్, ఉదయ్ కుమార్, రాజా పాండ్యన్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దలింగేశ్వరుడికి కార్తీక పూజలు

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పులివెందుల మండలం కనంపల్లి సమీపంలో నామాలగుండు వద్ద వెలసిన శ్రీసిద్దలింగేశ్వరుడు కార్తీక పూజలు అందుకునేం దుకు కొలువుదీరారు. కార్తీక మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా ప్రతి సోమవారం సిద్దలింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో రెండోసోమవారం పురస్కరించుకుని భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ ధర్మకర్త లక్ష్మీనారాయణ వెల్లడించారు. ప్రకృతి సోయగాల నడుమ పాలకొండ లోయలో సిద్దలింగేశ్వర క్షేత్రం వెలసి ఉంది. ఇక్కడ గలగలపారే జలపాతాలు, పక్షుల కిలకిలరావములతో ప్రకృతి పరవసిస్తుందని, ఇక్కడి ఆహ్లాదకర వాతావరణం కూడా భక్తుల మనసును ప్రశాంతతకు తోడవుతుంది. శివకేశవులకు అబేదము పాటించే కార్తీకమాసంలో ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమం, పురాణ కాలక్షేపం, భజనలు, హరికథా వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. భక్తులు సిద్దలింగేశ్వరుడిని దర్శించుకుని స్వామి వారి అనుగ్రహం పొందాలని ఆయన కోరారు.

9 న రామాపురం పుణ్య క్షేత్రంలో కోటి మాహా దీపోత్సవం

విశాలాంధ్ర - కమలాపురం : నిత్య కళ్యాణ దేవతా మూర్తుల వెలిసిన మండలం శ్రీ రామాపురం పుణ్య క్షేత్రం లోని శ్రీ మహాలక్ష్మీ మోక్ష నారాయణ స్వామి శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం కృత్తిక నక్షత్రం సందర్భంగా ఈనెల తొమ్మిదవ తేదీ బుధవారం సాయంత్రం కోటి మాహా దీపోత్సవం నిర్వహిస్తున్నారు. ఆలయ నిర్వాహ కులు ప్రకటనలో తెలియజేశారు. ప్రతి సంవత్సరం కార్తీక మాసం లో కృత్తిక నక్షత్ర యుక్తంగా వచ్చే కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ ఆలయంలో కోటి మాహా దీపోత్సవం నిర్వహిస్తుంటారు..ఈ సంవత్సరం పౌర్ణమి పర్వదినం రోజున కృత్తిక నక్షత్రం లేకపోవడంతో పాటు చంద్ర గ్రహణం ప్రభావం ఉండటంతో కృత్తిక నక్షత్రం సంపూర్ణంగా ఉన్న బుధ వారం రోజు ఆలయం లో కోటి మహా దీపోత్సవం నిర్వహిస్తున్నారు.. ఇందుకోసం ఆలయ ప్రధాన సేవకులు కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో ఏర్పా ట్లు చేస్తున్నారు.. ఈ సందర్భంగా ఆలయంలో బుధవా రం నాడు కాలసర్ప దోష నివృత్తి హోమాలు అభిషే కాలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకు లు జగదీష్ శర్మ, ప్రదీప్ శర్మ అందులో పేర్కొన్నారు భక్తులు విశేషంగా కోటి మహా దీపోత్సవం కార్యక్రమం లో పాల్గొనాలని నిర్వాహకులు కోరుతున్నారు.

రాహుల్ సాంకృత్యాన్ రచనలపై సదస్సు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కేంద్ర సాహిత్య అకాడమీ, సాహితీ స్రవంతి సంయుక్తంగా రాహుల్ సాంకృత్యాయన్ రచనలపై సదస్సును స్థానిక యు.టి.ఎఫ్. భవనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సాహితీ స్రవంతి రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లా కుమారస్వామి అధ్యక్షత వహించారు. ఈయన మాట్లాడుతూ రాహుల్ సాంకృత్యాయన్ తన జీవితమంతా పర్యటిస్తూ భారత దేశ సామాజిక సాంస్కృతిక వారసత్వాన్ని తన రచనల్లో శాస్త్రీయంగా పొందుపరిచారన్నారు. ఆయన భారతీయ ఆత్మను తన రచనల ద్వారా తెలియజేశారన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన డా. కేతు విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ రాహుల్ సాంకృత్యాయన్ దాదాపు 40భాషల్లో ప్రావీణ్యత కలిగిన పండితుడని, ఆయన 140 పైగా రకరకాల సాహిత్యాన్ని మనకందించి వెళ్లాడని అన్నారు. ఆయన జీవితమంతా పర్యటిస్తూ ఆయన అనుభవాల ద్వారా అనేక నవలలు,కథలు,వ్యాసాలు, ట్రావెలాగ్,వంటివి రాశాడని అన్నారు. సాహితీ స్రవంతి కన్వీనర్ బండి ప్రసాద్ మాట్లాడుతూ రాహుల్ సాంకృత్యాయన్ రచనలపై సాహిత్య అకాడమీ సహకారంతో ఈ సదస్సు ను నిర్వహిస్తున్నామని చెపుతూ వక్తలను వేదిక పైకి ఆహ్వానించారు. డా.వినోదీని రాహుల్ సాంకృత్యా యన్ రాసిన లోకసంచారి నవలను సోదాహరణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో యోగివేమన తెలుగు ప్రొఫెసర్ డా. ఈశ్వర్ రెడ్డి,హేతువాది శివారెడ్డి, నాగార్జున రెడ్డి, నిమ్మకాయల శివరాం రెడ్డి, అడ్వకేట్ కలీం, రహీం గణేష్, సిపిఎం నాయకులు నారాయణ, సిపిఐ సిపిఎం జిల్లా కార్యదర్శులు గాలి చంద్ర, చంద్రశేఖర్, ప్రొద్దుటూరు సిపిఐ నాయకులు రామయ్య, పాలగిరి విశ్వప్రసాద్ హేతువాద సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి ఆర్ వి ప్రసాద్, పౌరుహక్కుల సంఘం నాయకురాలు జానకి, దస్తగిరి, లోక్సత్తా నాయకులు దేవర శ్రీకృష్ణ, రెడ్డి విద్యార్థి నాయకులు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్ నాయక్, బండి నవీన్ కుమార్, వినోద్ పాల్గొన్నారు.

దర్గా అస్తులు పరిరక్షణకు కమిటీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరంలోని గౌరవ హజరత్ జలాల్ రఖబ్ షావలి దర్గా ఆధ్వర్యంలో ఆదివారం సర్వ సభ్య సమావేశంలో దర్గాకు సంబం ధించిన రెండు కమిటీల సమక్షంలో అలాగే కడపలోని అన్ని రాజకీయ పార్టీ ప్రముఖుల ప్రతినిధులు, అన్ని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సర్వ సమ్మతితో ఏకగ్రీవంగా తీర్మానిస్తూ సదరు పైన పేర్కొన్న దర్గా వ్యవహారంలో, ఆస్తుల పరివేక్షణకు సంబంధించిన పై రెండు కమిటీల ప్రమేయం లేకుండా అఖిలపక్ష కమిటీ ఏర్పాటు చేయడమైనది. ఇందులో అన్ని రాజకీయ పార్టీల ప్రజా సంఘాల ప్రతినిధులు నగర ప్రముఖులు దర్గాతోపాటు దర్గా ఆస్తులు పరిరక్షించేందుకు కమిటీగా నిష్పక్షపాతం గా ఎవరి ప్రమేయం లేకుండా పనిచేయుటకు సమ్మతించారు. ఈ మేరకు జరిగిన తీర్మానానికి క్రింద పేర్కొన్న రాజకీయ పార్టీలు ప్రజా సంఘ ప్రతినిధులు నగర ప్రముఖులు కమిటీగా ఏర్పడమైనది. వివిస్ అమీర్ బాబు తెలుగుదేశం పార్టీ. పటాన్ మహమ్మద్ అలీ ఖాన్ .కాంగ్రెస్ పార్టీ. కెసి బాదుల్లా సిపిఐ పార్టీ. ఎస్. గౌస్బాషా, జనసేన పార్టీ జహీరుద్దీన్ ఎస్డిపిఐ పార్టీ. ఎస్. మక్బుల్ భాష, ఆర్సిపిఐ. ఫారుక్ .సిపిఎం. మహబూబ్ బాషా అన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. వీరితో పాటు ప్రజాసంఘాలు. షేక్ దస్తగిరి మైనార్టీ రైట్స్ ఫోరం. ఎస్.బాబు భాయ్, ఇస్లామిక్ వెల్ఫేర్ సొసైటీ. మన్సూర్, మైనుద్దీన్, ఖాదర్ బాషా, రాజకీయ యువజన సంఘాలు. షేక్ ఇమ్రాన్. టిడిపి. ఎస్ సలీం బాషా జనసేన... దర్గా ప్రాంత స్థానికులు.. ఆరిఫుల్లా, షబ్బీర్, గౌస్ పీర్, అన్సర్, ఆదిల్, నయీమ్. నిజాంతో పాటు నగరంలోని మరికొంతమంది ప్రముఖులు నియమించడం జరిగినది.

రేపు అంజన్న ఆలయం మూసివేత

విశాలాంధ్ర-వేంపల్లె: చక్రాయపేట మండలం గండిక్షేత్రంలో వెలసిన శ్రీవీరాంజనేయస్వామి ఆలయం మంగళవారం మూసివేయనున్నట్లు ఈవో ముకుందరెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ చంద్రగ్రహణం సందర్భంగా ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 7గంటల వరకు తలుపులు మూసివేస్తామన్నారు. వీరాం జనేయస్వామి వారి దర్శనం కోసం విచ్చేసే భక్తులు ఉదయం 8గంటలకు ముందుగానే దర్శించుకోవాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

కన్నుల పండుగగా బ్రహ్మంగారి గోవిందమాంబ కళ్యాణం

విశాలాంధ్ర- బ్రహ్మంగారి మఠం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయం నందు గత మూడు రోజులుగా అంగరంగ వైభవంగా శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి చతుర్శోత్తర చతుశ్శత 414 జయంతి మహోత్సవాలు ప్రారంభమై ప్రతిరోజు సుప్రభాత సేవలు, అభిషేకాలు, ప్రత్యేక హోమములు కార్యక్రమాలను వేద పండితుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. 414కలశ పూజ మహోత్సవాలు ప్రారంభంతో రాత్రికి బ్రహ్మంగారి గోవిందమాంబ కళ్యానానికి భక్తులు అధికంగా పాల్గొని స్వామివారిని తిలకించి ఆశీస్సులు పొందారు. మహాప్రసాద వినియోగం జయంతి ఉత్సవాలు ముగిశాయి. ఈ మూడు రోజుల పాటు భక్తులకు ప్రత్యేక వసతులు, చలువపందిళ్లు, ప్రత్యేక విద్యుత్తు దీపాలు ఆలయ ఫిట్పర్సన్, జిల్లా అసిస్టెంట్ కమీషనర్ శంకర్బాలాజీ ఆధ్వర్యంలో దేవస్థానం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి పర్యవేక్షణలో ఉత్సవాలు విజయవంతం చేశారు. ఈ ఉత్సవాలకు ప్రత్యేకంగా పూజల్లో దివంగత మఠాధిపతులు పెద్దభార్య కుమారులు వెంకటాద్రి స్వామి, వీరభద్రస్వామి, వీరభట్లయ్య, దత్తాత్రేయ, రెండో భార్య కుమారులు గోవిందస్వామి వారి తమ్ముడు మహాలక్ష్మి వేద పండితులు, మైదుకూరు రూరలు సీఐ నరేందరురెడ్డి, ఎస్సై విద్యాసాగరు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఒ తనిఖీ

విశాలాంధ్ర-పుల్లంపేట : మండల పరిధిలోని అనంతంపల్లి అంగన్వాడీ ప్రీస్కూల్లో రైల్వేకోడూరు సిడిపిఒ రాజేశ్వరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ సహాయకులకు ఎటువంటి సెలవులు లేవని ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం నాలుగు గంటల వరకు తప్పని సరిగా పాఠశాలలో ఉండాలని సూచించారు. మెనూ ప్రకారం పిల్లలకి మధ్యాహ్నం భోజనం పెట్టాలన్నారు. అంగన్వాడీ ప్రీస్కూల్ లో హాజరు శాతాన్ని పెంచాలని తెలిపారు. కొత్తగా వచ్చిన అంగన్వాడీ టీచర్ అంగనవాడీ సహాయకులు కచ్చితంగా సమయానికి వచ్చి సమయం అయిపోయే వరకు స్కూల్లోనే ఉండాలని పేర్కొన్నారు. పలు చోట్ల అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల హాజరు శాతంపై వర్కర్లపై ఆమె మండిపడ్డారు. వర్కర్లు హెల్పర్లు విధి నిర్వహణలో వ్యక్తిగత కారణాలతో ప్రభుత్వ అధికారుల సమయాన్ని వృధా చేస్తే కఠినంగా చర్యలు ఉంటాయని హెచ్చరిం చారు. సిడిపిఒ వెంట పుల్లంపేట గ్రేడ్-1 సూపర్వైజర్ మణెమ్మ ఉన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. తనిఖీలలో అంగన్వాడి కార్యకర్తలు శ్రీలక్ష్మి, నాగ లత, వనజ కుమారి పాల్గొన్నారు.

దివంగత రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం ఆవరణంలో దివంగత రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పార్టీ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి నవంబర్ 6, 2017న తన తండ్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి బాటలో వైయస్ఆర్ కడప జిల్లాలోని ఇడుపులపాయ నుండి పాదయాత్రను ప్రారంభించి 5 సం.పూర్తి .13 జిల్లాల గుండా 3,648 కిలోమీటర్లు పాదయాత్ర చేసి తిరుగులేని నేతగా ఎదిగిన నాయకుడు వైఎస్ జగన్ అంతకుముందే మహానేతకు పూలమాల వేసి నివాళ్ళు అర్పించి కేక్ కటింగ్ చేసి జగనన్న అందించిన సంక్షేమ పథకాల గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎన్.సి పుల్లారెడ్డి డిసిసి బ్యాంకు వైస్ చైర్మన్ ఎంంవి సుబ్బారెడ్డి, ఉప ఎంపీపీ చెన్నకేశవరెడ్డి, నగర కోపరేటివ్ సభ్యుడు అంబటి సురేష్, మార్కెట్యార్డు సభ్యుడు మర్రి సుబ్బన్న, మాజీ జెడ్పిటిసి మస్తానయ్య, మాజీ సర్పంచ్ దేవదానం తదితరులు పాల్గొన్నారు.

శాతవాహన సాధికారిక కడప పార్లమెంట్ కన్వీనర్గా చాగలమర్రి వెంకటరమణ

విశాలాంధ్ర - కమలాపురం : టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి వారి నివాసంలో గౌరవపూర్వకంగా కుమ్మర శాతవాహన సాధికారిక కడప పార్ల మెంట్ కన్వీనర్ - చాగలమర్రి వెంకటరమణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కలిశారు అనంతరం స్థానిక రైల్వే గేట్ సమీపంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరీ మాట్లాడుతూ టిడిపి కడప పార్లమెంట్ కుమ్మర శాలివాహన సాధికారిక కన్వీనర్ గా నియ మితులైన సందర్భంగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి కృతజ్ఞతల్ను తెలిపారు. మండల నాయకులు కుమ్మర శాలివాహన సాధికారిక కమిటీ కన్వీనర్ గా ఎంపికైనం దుకు అభినందనలు తెలియజేశారు ఈకార్యక్రమంలో నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు అంకిరెడ్డి, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖాదరభాష, మాజీ గవర్నమెంట్ హాస్పిటల్ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి, బీసీ నాయకుడు గోపాల్ యాదవ్, లెటపల్లి ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమకు జరిగిన అన్యాయాలపై నిరసనగళం వినిపిస్తాం :ఆర్సీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అక్రమాలు అన్యాయాలు కుట్రలకు మోసాలకు పాల్పడిన భావన టౌన్ షిప్ ని వదిలేదే లేదని, రాయలసీమకు జరిగిన అన్యాయాలపై నిరసనగలం వినిపిస్తామని, ఆదివారం కడప నగరంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ విస్తృత సమావేశం జరిగింది ఈ సమావేశానికి రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి నగర కార్యదర్శి వర్గ సభ్యురాలు తస్లీమ్ అధ్యక్షతన జరిగింది అనంతరం రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ రాయలసీమకి వైసిపి చేస్తున్న అన్యాయం ఇంకెవరు చేయలేదని ముఖ్యంగా నీళ్లు, నిధులు, ప్రాజెక్టులు, పరిశ్రమలు ఏ ఒక్కటి ఇవ్వకుండా, మోసపూరితంగా మూడు రాజధానులు తెరమీదకి తెచ్చి కొట్లాటలు పెట్టి రాజకీయ ప్రయోజనం పొందడానికి ప్రయత్నిస్తుందని ధ్వజమెత్తారు. మూడు రాజధానుల పేరుతో రాయలసీమకు ముష్టి హైకోర్టు 25శాతం బెంచ్ ఇచ్చి చప్పట్లు కొట్టండి, ఈలలు వేయండి, కేకలు వేయండి, పాలాభిషేకం చేయండి అని ప్రజల్ని కోరుకుంటుంది. ఈ రకమైన దౌర్భాగ్యపు రాజకీయాలు ఇంతకుముందు ఎన్నడూ లేవని ఆయన తీవ్రంగా విమర్శించారు. ముఖ్యంగా రాయలసీమకు న్యాయంగా రావలసిన ఏ ఒక్కటి వైసిపి ప్రభుత్వం తన పరిపాలన కాలంలో ఇవ్వలేదని చెప్పారు. రాజధాని రాయలసీమలో పెట్టాల్సి ఉంటే! విశాఖపట్నం తీసుకుపోయి రాయలసీమకు ఏదో మేలు చేసినట్టు ఫోజులు కొడుతున్నారని మండిపడ్డారు. కరుణాకర్ రెడ్డి ,పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి లాంటి చీము నెత్తురు లేని అహంకారపూరిత మాటలతోటి రాయలసీమను గాయపరుస్తున్నారని, రాయలసీమకు రాజధాని అవసరం లేదని బహిరంగ ప్రకటించడం ఎంత ధైర్యం అని నిలదీశారు. ఇప్పటికైనా వైసీపీ తన వైఖరిని మార్చుకొని రాయలసీమకు న్యాయంగా రావాల్సిన వాటాలను ఇవ్వాలని ఆయన కోరారు. ఈ విస్తృత సమావేశంలో రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి శేఖర్, సీనియర్ కమ్యూనిస్టు నేత లింగమూర్తి, నగర్ కార్యదర్శి వర్గ సభ్యులు లక్ష్మీదేవి, బాల చెన్నయ్య, నాయకులు ప్రతాపరెడ్డి, రవి, గంగన్న,కాసిం, పాల్గొన్నారు.

జై భీమ్ మాల మహాసేన ఆధ్వర్యంలో ఇంటింటికి అంబేద్కర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జై భీమ్ మాల మహాసేన అధ్యక్షుడు పల్లెకొండు సంపత్ కుమార్ ఉపాధ్యక్షురాలు చైతల్య ఆధ్వర్యంలో స్థానిక పాత కడప నందు ఇంటింటికి అంబేద్కర్ చిత్రపటం బహుకరన చేసి భారత రత్న బాబాసాహెబ్ అంబేద్కర్ విశిష్టతను ఆయన రాజ్యాంగం ద్వారా మనకు కల్పించిన హక్కుల్ని వివరించి ఆదివారం దళిత బడుగు బలహీన వర్గాలు వున్నత స్థాయిలో వున్నారంటే ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే మూల కారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత కడప గ్రామ దళిత ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా

రేషన్ కుంభకోణంపై విచారణ జరిపించాలి: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: రాష్ట్ర వ్యాప్తంగా చోటు చేసుకున్న రేషన్ కుంభకోణంపై విచారణ జరిపించాలని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంటు తులసిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన బియ్యం సరఫరా చేయని కారణంగా వాటిని వినియో గదా రులు విక్రయించుకునే దుస్థితి ఏర్పడింద న్నారు. నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలని కాంగ్రెస్‌పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. వాటిని విధిలేని పరిస్థితుల్లో దళారుల ద్వారా విక్రయిస్తున్నారని, తిరిగి వాటిని మిల్లర్లకు చేరవేసి నాణ్యమైన బియ్యంగా ప్రభుత్వం చిత్రీకరిస్తోందని ఆరోపించారు. ఇవే కాకుండా వైసీపీ పాలనలో మైనింగ్, మద్యం, ఇసుక, ఇలా వివిధ రకాల మాఫియా రాజ్యమేలుతోందన్నారు. వీటికి తోడు తాజాగా రేషన్ మాఫియా తయారైందన్నారు. కిలో బియ్యం రూపాయితో ప్రభుత్వం పేదలకు విక్రయిస్తోందన్నారు. ఈ క్రమంలో ప్రతి నెలా రెండు లక్షల టన్నుల బియ్యం సరఫరా చేస్తోందన్నారు. ఇందులో లక్షన్నర టన్నులు బ్లాక్ మార్కెట్‌కు తరలుతోందన్నారు. కొంత పోర్టుల ద్వారా విదేశాలకు వెళుతోందన్నారు. కొంత మిల్లర్లకు వెళుతున్నాయన్నారు. మిల్లర్లు దాన్నే పాలిష్ చేసి కిలో రూ.40లతో విక్రయిస్తున్నారన్నారు. కావున రేషన్ కుంభకోణంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్‌పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. అలాగే ఎన్‌టీఆర్ జిల్లా నందిగామలో మాజీ చంద్రబాబు రోడ్‌షోలో ఒక అగంతకుడు రాయి విసరడం, అది చీఫ్ సెక్యూరిటీ ఆఫీసరుకు తగిలి రక్తగాయకావడం, అదే విధంగా గుంటూ రులో జిల్లాలో ప్రభుత్వ అధికారులు జేసీబీలతో పేదల ఇళ్లను కూల్చి వేయడం వంటి దుశ్చర్యలను కాంగ్రెస్‌పార్టీ ఖండిస్తూ అందుకు బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు తులసిరెడ్డి వెల్లడించారు.

18న తలనీలాల సేకరణకు వేలం

విశాలాంధ్ర- చాపాడు : మండలంలోని అల్లాడుపల్లి శ్రీ వీర భద్ర స్వామి దేవస్థాన సన్నిధిలో ఈ నెల 18న తలనీలాల సేకరణ, టెంకాయలు విక్రయించే అంగడి నిర్వహణకు వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ కే.శ్రీనివాసులు తెలిపారు. 2023 జనవరి 10 నుంచి ఏడాది పాటు భక్తులు సమర్పించే తలానీలాలు సేకరణ హక్కు ఈ ఏడాది డిసెంబరు 7 నుంచి ఏడాది పాటు ఆలయం వద్ద టెంకాయలు నిర్వహించుకునేం దుకు ఆలయ చైర్మన్ జీటీ వెంకటసుబ్బారెడ్డి, దేవధాయశాఖ అధికారుల సమక్షంలో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఈఓ తెలిపారు.

ఘనంగా కొండయ్య స్వామి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- మైదుకూరు : మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాయపల్లెలో అవధూత కొండయ్య స్వామి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో హాజరైన భక్తుల సమక్షంలో కొండయ్య స్వామి కేక్ కట్ చేయగా ఆయన శిష్యులు కేక్‌ను అందరికీ పంచి పెట్టారు. ఈ సందర్భంగా చెక్క భజన, కోలాట ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. రాత్రి ఆర్కెస్ట్రా, పౌరాణిక నాటకాలు అందరిని అలరించాయి. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర-మైదుకూరు : మైదుకూరులోని కేసీ కాలువ వద్ద వ్యక్తి అనుమాస్పదంగా మృతి చెందాడు. ఇతను చాపాడు మండలం మొరాయిపల్లెకు చెందిన కొత్తపల్లి ఏసోబు (45)గా గుర్తించారు. ఏసోబు భార్య విజయమ్మ ఆరేళ్ల కిందట భర్తతో గొడవ పడి, తల్లిదండ్రులుంటున్న బెంగళూరుకు వెళ్లి పోయింది. అప్పటి నుంచి ఒంటరిగా ఉంటున్న ఏసోబు మద్యానికి బానిసయ్యాడు. రెండు రోజులుగా కేసీ కాలువ ఏటూరు ఛానల్ వద్ద మద్యం తాగుతూ ఉన్న అతను మృతి చెంది ఉండటాన్ని రైతులు గమనించి పోలీసు లకు సమాచారం అందించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-మైదుకూరు: రైతు భరోసా కింద ప్రభుత్వం అందించే పెట్టుబడి సాయం కోసం అరులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసా యాధికారి పి.లక్ష్మీ ప్రసన్న ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు రైతు భరోసా కేంద్రాల్లో వ్యవసాయ, ఉద్యాన సహాయకులను సంప్రదించి ఆధార్, 1బీ, అకౌంట్ జిరాక్స్ కాపీలను అందజే యాలని ఏఓ పేర్కొన్నారు.

తాగు నీటి సమస్యను పరిష్కరించండి

విశాలాంధ్ర-సిద్దవటం : మండల కేంద్రమైన సిద్దవటంలో తాగు నీటి సమస్యపై మహిళలు నిరసన తెలుపడంతో స్పందించిన జిల్లా అధికార యంత్రాంగం రెండు రోజుల్లో మరమ్మతులు పూర్తి చెయ్యాలని ఆర్డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేంకటేశ్వర్లు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మానసకు ఆదేశించారు. మండల కేంద్రమైన సిద్దవటం పెన్నానది లోలెవెల్ కాజ్వేపై మరమ్మతులకు గురైన పైపు లైన్ ను ఆదివారం పరిశీలించారు. రెండు రోజుల్లో మర మ్మత్తు పనులు పూర్తయి గ్రామంలో త్రాగు నీటి సమస్య పరిష్కారం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విద్య, ఏఈ మానస, ఆర్డబ్ల్యూఎస్ అసిస్టెంట్ శివయ్య, కాంట్రాక్టర్ వెంకటసుబ్బారెడ్డిలు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ నిధులపై ఆడిట్

విశాలాంధ్ర- చాపాడు : మండలంలోని మాదూరు, టిఓపల్లె, నాగులపల్లె, ఎన్. ఓబాయపల్లి, సోమాపురం గ్రామ పంచాయతీ నిధులపై ఆడిట్ నిర్వహించారు. సీనియర్ ఆడిటర్ సురేష్, భారతీ పంచాయతీ నిధుల వినియోగానికి సంబంధించిన రికార్డులు, ఎందుకు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2020-21 ఏడాదికి సంబంధించి గ్రామ పంచాయతీ నిధులపై ఆడిట్ చేపడుతున్నామన్నారు. అన్ని గ్రామ పంచాయతీ నిధుల వినియోగంపై ఆడిట్ పూర్తి కాగానే వివరాలు ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇఓపిఆర్డ్ రాదాకృష్ణవేణి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

దర్గాకు గంధం తీసుకెళ్లిన తిరుపరెడ్డి నగర్ వాసులు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : శనివారం రాత్రి 9 గంటలకు స్థానిక తిరుపతిరెడ్డి నగర్‌లోని శాఖ కార్యదర్శి బెల్లంభాష ఇంటి నుండి గ్యార్మి పండుగ సందర్భంగా ఉద్దికట్ట వీధిలోని శ్రీ శ్రీ శ్రీ హజరత్ మహబూబ్ సుభాని దర్గాకు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా మంగళ వాయిద్యాలతో తిరుపతి రెడ్డి నగర్ నుండి ఉద్దికట్ట వరకూ డ్యాన్స్ వేసుకుంటు వెళ్లి అనం తరం స్వామి వారికి జండాలు, గంధము, నైవేద్యం, పూలమాలలు అందించి అందరికీ స్వామివారి ప్రసాదం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి వెంకటేశ్వర్లు, బెల్లం భాష, హసన్ వల్లి, సత్యనారాయణ, శ్రీనివాసులు, రమణయ్య, నాయబ్, దర్బార్, బెల్లం బాషా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కత్తి నరసింహ రెడ్డి, పోతుల నాగరాజు గెలుపునకు కృషి చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి జి. చంద్ర

విశాలాంధ్ర- కడప రూరల్ : టీచర్లు ఎమ్మెల్సీ కత్తి నరసింహ రెడ్డి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోతుల నాగరాజు గెలుపుకు కృషి చేయాలని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి జి. చంద్ర పిలుపు నిచ్చారు. ఉన్నత విద్యావంతులు, ఉద్యమకారులు అయినా ఆదివారం కడపలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజల్లో వుంటూ వారి సమస్యలపైనా క్రియాశీలకంగా ఉద్యమిస్తున్నారన్నారు. యువతకు మెరుగైన ఉద్యోగ ఉపాధి అవకాశాలు కావలి ప్రభుత్వాలని డిమాండ్ చేస్తున్నారన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులు, నిరుద్యోగుల సమస్యలపై కత్తి నరసింహారెడ్డి శాసన మండలిలో నిరంతరం పోరాడుతున్నారని అలాంటి వారి గెలుపుకోసం కృషిచేయాలన్నారు. రానున్న పశ్చిమ రాయలసీమా నియోజకవర్గ ఎన్నికలల్లో యువతలోకి , అర్హత గల ప్రయివేట్ ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉపాధ్యాయులలోకి వెళ్లి కత్తి నరసింహ రెడ్డి, పోతుల నాగరాజులు గెలుపు కృషి చేయాలన్నారు. అదేవిధంగా ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వరంలో ఈ నెల 25న నిరుద్యోగ యువత కోసం, నూతన విద్యా విధానంకు వ్యతిరేకంగా జరిగే పార్లమెంట్ మార్చ్ సందర్భంగా చలో ఢిల్లీ కార్యక్రామాన్ని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి గంగ సురేష్, అధ్యక్షులు దస్తగిరి, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వలరాజు, అధ్యక్షులు పవన్ కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రాహుల్, కొండయ్య నగర కార్యదర్శి చైతన్య, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగరాజు , నాగేంద్ర శ్రావణ్ కుమారెడ్డి, ఏఐఎస్ఎఫ్ నాయకుల శివశంకర్,నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుపై దాడిని ఖండిస్తున్నాం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీకి చంద్రబాబు ప్రజల్లో వస్తున్న స్పందన చూసి ఓర్వ లేక కొందరు వైసీపీ గూండాలు చేసిన దాడిని తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జియాఉద్దిన్ తీవ్రంగా ఖండించారు. చంద్ర బాబుపై దాడి చేసిన వారిని అరెస్టు చేసి ఈ దాడి వెనక వున్న కుట్రను బహిర్గతం చేసి చంద్రబాబుకి పూర్తి భద్రత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని, మరోసారి ఇలాంటి చర్యలు పునరావృతమైతే తెలుగుయువత మొత్తం రోడ్లపైకి వచ్చి చంద్రబాబుకి భద్రతగా నిలబడతామని జియాఉద్దిన్ హెచ్చరించారు. అనంతరం ఆర్టీసీ కూడలిలోని భారత ప్రజాస్వామ్య రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 44 వ డివిజన్ నాయకులు ఖాజపీర్, తెలుగుయువత నాయకులు అడ్వకేట్ శివ, అడ్వకేట్ ఇమ్రాన్, మహమ్మద్, తాజుద్దిన్ పాల్గొన్నారు.

జగన్ ఇంట గెలిచి రచ్చగెలిస్తే బావుంటుంది: కాంగ్రెస్

విశాలాంధ్ర-పులివెందుల: ముఖ్య మంత్రి జగన్ పెద్దలు సామెత చెప్పినట్లు ఇంట గెలిచి రచ్చగెలిస్తే బావుంటుందని కాంగ్రెస్‌పార్టీ పులివెందుల నియోజ కవర్గ ఇన్‌చార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి అభిప్రాయపడ్డారు. గుంటూరు జిల్లా ఇప్పటం గ్రామంలో ప్రభుత్వ అధికారులు రహదారి విస్తరణ పేరిట ఇళ్లను కూల్చివేసిన సంఘటన పట్ల స్పందిం చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ 80 అడుగుల వెడల్పు రహదారి ఉన్న ఓ చిన్న గ్రామంలో జెసిబిలు పెట్టి ఇళ్లను కూల్చివేయడం దారుణ మన్నారు. అయితే తాము విస్తరణకు వ్యతిరేకం కాదన్నారు. కానీ పులివెందులలో మాత్రం ముఖ్యమంత్రి అధికారం చేపట్టి మూడున్నరేళ్ళు కావస్తున్నా ఇంతవరకు అంగుళం గోడ కూడా కూల్చలేదంటే అధికారుల పనితీరు ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. అధికారం చేపట్టిన తొలినాళ్లలో రోడ్ల విస్తరణకు సంబంధించి అధికారులు హడావిడి చేశారని, ఆగమేఘాలమీద కొలతలు కూడా సేకరించారు. ఆ తర్వాత ఏమి జరిగిందో ఏమోగాని అంతా నిశ్శబ్దంగా మారింది. రోడ్ల విస్తరణలో దాగి ఉన్న రహస్యం ఏమిటో ఇంతవరకు ఎవరికీ అంతుచిక్కలేదన్నారు. పులివెందుల పట్టణ సుందరీకరణ జరగాలంటే ప్రధాన రహదారిలో కచ్చితంగా 120 అడుగుల వెడల్పు ఉండాలన్నారు . ప్రస్తుతం 60 అడుగుల మాత్రమే వెడల్పు ఉందని అది కూడా. వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మినహాయిస్తే ఆ తర్వాత అంగుళం కూడా విస్తరణ జరగలేదని శ్రీనివాస్ రెడ్డి ధ్వజమెత్తారు. సీఎం జగన్ స్పందించి ఇంట గెలిచి రచ్చ గెలవాలన్న సామెతను స్ఫూర్తిగా చేసుకుని పులివెందుల పట్టణంలో 120 అడుగుల మేర విస్తరణ చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు శ్రీకాంత్, శంకర్ రెడ్డి, మహేంద్ర పాల్గొన్నారు.

ఏఐటీయూసీ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-కొండాపురం: ఏఐటీయూసీ మండల నూతన కార్యవర్గం ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు చాంద్‌బాష, సీపీఐ మండల కార్యదర్శి మనోహర్ బాబు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఏఐటీయూసీ మండల గౌరవాధ్యక్షులుగా మనో హరు బాబు, అధ్యక్షులుగా తారాదేవి, ఉపాధ్యక్షులుగా రామ లక్షుమ్మ, వరలక్ష్మి, రాధమ్మ, పార్వతి, ప్రధాన కార్యదర్శిగా వెంకటరమణ, కార్యదర్శులుగా జయంతు, సుదర్శన్ రెడ్డి, మహీంద్రా ఆచారి, రామయ్య, ట్రేజరర్‌గా రమాదేవి మరియు కమిటి సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.

మానవత సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర-వేంపల్లె: రాష్ట్ర వ్యాప్తంగా మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన సేవలు ప్రశంసనీయమని డాక్టరు తులసి రెడ్డి కొనియాడారు. మానవతా ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన రెండు ఉచిత మార్చురీ ఫ్రీజర్లను ఆదివారం ప్రారంభిం చారు. తులసిరెడ్డి మాట్లాడుతూ మానవసేవే మాధవసేవలని, ప్రార్థించే పెదవుల కన్నా సాయపడే చేతులు మిన్న అన్నారు. ప్రతి ఒక్కరూ మానవత సేవలో పునీతులు కావాలని కోరారు. కార్యక్రమంలో నారాయణ ఇంగ్లీషు మీడియం కరస్పాండెంటు నారాయణరెడ్డి, దేవిరెడ్డి లక్ష్మణ కృష్ణారెడ్డి, సంస్థ వ్యవస్థాపకులు అధ్యక్షులు రామచంద్రారెడ్డి, శాంతి బయోటెక్ సహ వ్యవస్థాపక అధ్యక్షులు రామ కృష్ణారెడ్డి, సీనియర్ ఆడిటరు జయరామిరెడ్డి, గాయత్రి, శీను, చంద్ర ఓబులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామం పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు:సర్పంచ్

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని పలుగురాళ్ల పల్లె పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాలను మురికినీరు తొలగిస్తున్న ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతోనే గ్రామాల్లో మన పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని పలుగురాళ్ల పల్లె సర్పంచ్ సోమిరెడ్డి పల్లె మార్తమ్మ భర్త జయన్న పేర్కొన్నారు. ఈ సంధర్భంగా ఆయన గ్రామంలోని పారిశుద్ధ్య పనులను చేపట్టారు. గ్రామంలో ఉన్న మురికినీటిని పరిశీలించారు. గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు తనవంతు సహాయసహకారాలు అందిస్తానని అన్నారు. పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, మురికినీరు వల్ల జ్వరాలకు గురికాకుండా ఉండాలని మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహను రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. ప్రతి గ్రామం గ్రీన్ విలేజ్‌గా ఉండాలని ఆయన ఆదేశాల మేరకు మన జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు ఆదేశాల మేరకు పరిశుభ్రంగా ఉండాలనే ముందుకు పోతున్నామని ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగానే వర్షాలకు ఉన్న మురికినీటిని తొలగించి శానిటేషన్ పనులను చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మార్కెట్ కమిటి ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:: ప్రొద్దుటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక వైవీఆర్ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర అదనపు కార్యదర్శి, పోరెడ్డి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కమిటి సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పార్వతమ్మ, వైస్‌చైర్మన్‌గా సుధాకర్‌రెడ్డి, డైరెక్టర్లుగా పి.సుబ్రమ ణ్యం, కె.సూర్యకేతన్ రెడ్డి, ఎం.సౌజన్యలక్ష్మి, పి.గంగా తులసి, ఈ.మాబుచాన్, వి.జ్ఞానానందం, జీ.మేరి, ఎన్.దస్తగిరమ్మ, ఎం.మల్లేశ్వరి, పి.సుబ్బలక్ష్మి, వి.అశోక్ కుమార్‌రెడ్డి, జి.వెంకటసుబ్బయ్య, కె.సురేంద్రలు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సారు కాంగ్రేసుపార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ప్రజలపై బాదుడే బాదుడు..!

- ఒక్కో కుటుంబం నుంచి రూ.లక్ష కొట్టేస్తున్న సర్కార్
- పెరిగిన ధరలతో సామాన్యుడి బతుకు దుర్భరం
- ప్రభుత్వ పనితీరుపై మండిపడ్డ భూపేష్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : అభిమానం ఉప్పొంగింది.. పసుపు జెండా రెపరెపలాడింది..శ్రేణులు నియోజకవర్గ ఇన్‌చార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డికి అఖండ స్వాగతం పలికారు.బాదుడే బాదుడే కార్యక్రమం పేరిట యువనేత భూపేష్ ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఆద్యంతం ప్రజల సమస్యలు తెలుసుకుంటూ దోపిడీ ప్రభుత్వానికి చరమగీతం పాడదామని భూపేష్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం ఎర్రగుంట్ల నగర పంచాయతీ పరిధిలోని ముద్దనూరు రోడ్డులో నాయకులు, కార్యకర్తలతో కలిసి భూపేష్ కాలినడకన ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రజల యోగక్షేమాలు తెలుసుకోవడంతో పాటు 2024 ఎన్నికల్లో పసుపుజెండా రెపరెపలాడేందుకు సహకరించాలని అభ్యర్థిం చారు. ఈ సందర్భంగా పూలవర్షం కురిపిస్తూ బాణాసంచా పేలుళ్లు, డప్పు వాయిద్యాలతో ఘనస్వాగతం పలికారు. పూలమాలలు, దుశ్శాలువలతో నేతలను ఘనంగా సత్కరించారు.

పెరిగిన ధరలతో సామాన్యుడి బతుకు దుర్భరం: వైసీపీ పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను భూపేష్ ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు.నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. చెత్త పన్ను,ఇంటి పన్నుతో సహా అన్ని పెరిగిపోయి అనేక ఇబ్బందులు పడుతున్నామని భూపేష్‌కు స్థానికులు సమస్యలు విన్నవించారు. రూ.15వేలు సంపాదించుకునే పేద, మధ్యతరగతి కుటుంబాలకు టీడీపీ పాలనలో నెలకు రూ.4వేలు మిగులుఉంటే వైకాపా పాలనలో రూ.9వేలు లోటు ఉంటోందని భూపేష్‌ఇంటింటికీ వెళ్లి వివరించారు. నెలకు రూ.9వేల చొప్పున ఏడాదికి రూ.1,08,000 మేర వైసీపీ ప్రభుత్వం ప్రజలను దోచుకుంటోందని భూపేష్ మండిపడ్డారు. 2019 వరకు నెలకు రూ.11వేలు ఖర్చులకు సరిపోతే ఇప్పుడు రూ.20వేలు ఖర్చవుతోందని ఆయన వివరించారు. గతంలో సంతోషంగా, సంక్షేమం గా సాగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయాణం ఇప్పుడు సంక్షోభం దిశగా పయనిస్తోందని భూపేష్ దుయ్యపట్టారు. పథకాల పేరుతో ప్రజల నుండి పిండినదాంట్లో పదిశాతం మీకిచ్చి మిగతా 90శాతం తమ జేబుల్లో వేసుకుంటున్న దోపిడీని ప్రశ్నించా లని ఆయన ప్రజలకు సూచించారు. నిత్యావసరాలు, ఇతర ధరలకు సంబంధించి టీడీపీ-వైకాపా పాలనలో వ్యత్యాసాలు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఆయా వీధులలో తేనేటి విందు ఇచ్చేందుకు శ్రేణులు ఉత్సాహం చూపారు. అంతకుముందు సుంకులమ్మ ఆలయంలో అమ్మవారికి భూపేష్ ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయలు సమర్పించారు. సుంకులమ్మ తల్లి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణా రెడ్డి, మండల పర్యవేక్షకులు చదిపిరాళ్ల జయరామిరెడ్డి, మండల శాఖ అధ్యక్షులు మాలేపాడు మోహన్‌రెడ్డితో పాటు ఎలకల బయపురెడ్డి, పసుపుల రమేష్, కొండారెడ్డి, నేతాజీ బాష, సంజీవరెడ్డి, ఇమాంబాష, మల్లేష్, టైలర్ మాబు, షరీఫ్, రాంప్రసాద్, కుమార్ రాజా, సంతోష్‌రెడ్డి, సుంకర నాగేశ్వరరావు, పెద్ద సేఠ్, గడికోట మున్నా, వల్లెపు సుధాకర్, పులికొండ, అబ్దుల్, రామమోహన్‌రెడ్డి, బియ్యంబాష, నిడిజువ్వి షరీఫ్,శ్రీనివాసులు, సుబ్బరాయుడు, ఈశ్వరయ్య, ఓబులేసు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సంకల్ప పాదయాత్రకు ఐదేళ్లు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జననేత వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప పాదయాత్ర ప్రారంభించి 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం కడప నగరంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద వైయస్ఆర్ సర్కిల్‌లో గల దివంగత ముఖ్య మంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి యస్.బి. అంజాద్ భాషా, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, రాష్ట్ర చైర్మన్లు యానాదయ్య, కరీముల్లా, పులి సునీల్ కుమార్, డాక్టర్ సోహెల్, సీనియర్ నాయకులు మాసిమా బాబు, అఫ్జల్ ఖాన్, సుభాన్ భాష, నారపు రెడ్డి సుబ్బారెడ్డి, అహ్మద్, బంగారు నాగయ్య యాదవ్, సమర్నాథ్ రెడ్డి తోట కృష్ణ, లక్ష్మీనారాయణ రావు ఆదిత్య, పత్తి రాజేశ్వరి, టి.పి.సుబ్బమ్మ, కృష్ణవేణి, రత్నకుమారి, మూలే సరస్వతి, తులసమ్మ, మల్లీశ్వరి, శివమ్మ, రాష్ట్ర డైరెక్టర్లు,కార్పొరేటర్లు షఫీ, వైసిపి డివిజన్ ఇంచార్జ్‌లు అలీఅక్బర్ గౌస్ బాషా చాక్లెట్ నాయకులు, నాయకురాళ్లు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

త్వరలో నవరత్నాలపై షార్ట్‌ఫిల్మ్ విడుదల

విశాలాంధ్ర-పులివెందుల: వేముల మండలం వేల్పుల గ్రామ నివాసి వైసీపీ సీనియర్ నేత లింగాల రామలింగారెడ్డి,అలియాస్ వేల్పుల రాము నేతృత్వంలో నవరత్నాలపై రూపొందించిన షార్ట్‌ఫిల్మ్ త్వరలో విడుదల చేయనున్నట్లు దర్శకుడు రవితేజ తెలిపారు. ఆయన మాట్లాడుతూ వేల్పుల రాము అభీష్టం మేరకు స్థానిక కళాకారులతో ఈ ఫిల్మ్ రూపొందించామన్నారు. త్వరలో పెద్దల సమక్షంలో ఈ ఫిల్మ్ విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. తన సొంత ఆలోచనలతో నవరత్నాలు షార్ట్ ఫిల్మ్ 30 రోజుల కష్టపడి విజయవంతం చేసారన్నారు.ఈ ఫిల్మ్‌కు సహాయ, సహకారాలు అందించిన వేల్పుల రాముకు అభినందనలు తెలిపారు.

మహాసంకల్పం మరపురాని మహోజ్వల ఘట్టం: వైసీపీ

విశాలాంధ్ర-పులివెందుల: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముఖ్య మంత్రి జగన్ చేపట్టిన మరపురాని మహా సం కల్పం చరిత్రలో మహోజ్వల ఘట్టమని వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్‌లు శ్లాఘిం చారు. జగన్ చేపట్టిన ప్రజా సంకల్పయాత్ర ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక పాత ఆర్‌టిసి బస్టాండు కూడలి వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2017 నవంబరు 6వ తేదీన వైఎస్సార్ జిల్లా ఇడుపులపాయ వైఎస్సార్ వ్యవసాయ క్షేత్రం నుంచి జగన్ తొలి అడుగు వేశారన్నారు. రాజన్న రాజ్యం తీసుకు రావాలన్న సంకల్పంతో జగన్ చేపట్టిన ప్రజా సంకల్ప యాత్రకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. 2019లో రాష్ట్ర ప్రజలు వైసీపీకి పట్టంకట్టారన్నారు. సంకల్పయాత్ర సందర్భంగా జగన్ ఇచ్చినహామీలన్నీ దాదాపు పూర్తిచేశారన్నారు. కార్యక్రమంలో వైసీపీ కన్వీనరు హాలు గంగాధర్‌రెడ్డి, కౌన్సిలర్లు పార్నపల్లె కిశోర్, కోడి రమణ, లక్ష్మీభార్గవి, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లింగాలలో: పాదయాత్రలో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన వెంటనే నేరవేర్చిన ఘనత ముఖ్య మంత్రి జగన్‌కే దక్కుతుందని వైసీపీ మండల కన్వీనరు సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం లింగాలలో జగన్ చేపట్టిన పాదయాత్ర ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నాయకులు, కార్యకర్తల నడుమ కేక్‌కట్ చేసిన సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో వైసీపీ కడప పార్లమెంటరీ సెక్రటరీ సారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, రామాపురం శ్రీనివాసరెడ్డి, వెలిదండ్ల మల్లికార్జున రెడ్డి, దొండ్లవాగు విద్యానందరెడ్డి, రామన్నూతపల్లి జగన్ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

శైలజకు వైవియూ డాక్టరేట్

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగం పరిశోధక విద్యార్థిని వరికుంట శైలజాకు వైవీయు డాక్టరేట్ ప్రకటించింది. ఆంగ్ల శాఖ సహ ఆచార్యులు డా. జిల్లెల్ల మెర్సీ విజేత పర్యవేక్షణలో "పర్‌ఫెక్టివ్ ఆన్ దలిత్ ఉమన్ ఇన్ ద సెలెక్ట్ పంక్షనల్ వర్క్స్ ఆఫ్ ఫౌస్టినా మేరీ ఫాతిమా రాణి (బామ) అండ్ వినోదిని" అనే అంశముపైన పరిశోధన సిద్దాంత గ్రంథంను వైవియు పరీక్షల విభాగానికి సమర్పించారు. వైవియు ఉపకులపతి ఆచార్య మునగల సూర్య కళావతి మార్గదర్శకం మేరకు నియమితులైన నిపుణుల బృందం పరిశోధకురాలు వరికుంట శైలజ రూపొందించిన పరిశోధన గ్రంథాన్ని పరిశీలించిన నిష్ణాతుల సంఘం డాక్టరేట్ అర్హత ధృవీకరించారు. శైలజీ డాక్టరేట్ ప్రొసీడింగ్స్‌ను వైవియు పరీక్షల నిర్వహణాధికారి డాక్టర్ నల్లపరెడ్డి ఈశ్వర్‌రెడ్డి జారీ చేశారు.

జవానుకు నివాళి

విశాలాంధ్ర-వేంపల్లె: మండలంలోని అలవలపాడుకు చెందిన శ్రీనివాసరెడ్డి (జవాను)కి ఆదివారం పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంటు తులసిరెడ్డి నివాళులు అర్పించారు. అసోం రాష్ట్రంలో సరిహద్దు భద్రతా దళంలో శ్రీనివాస రెడ్డి సిపాయిగా పనిచేస్తున్నారు. అయితే అనారోగ్య కారణంగా శ్రీనివాసరెడ్డి శనివారం మృతి చెందారు. ఈ నేపథ్యంలో బెంగళూరు బిఎస్ఎఫ్ అధికారులు రోడ్డు మార్గాన శ్రీనివాసరెడ్డి భౌతికకాయా న్ని ఆదివారం అలవలపాడుకు తీసుకొచ్చారు. శ్రీనివాసరెడ్డి బౌతికకా యానికి నివాళులు అర్పించిన వారిలో తులసిరెడ్డితో పాటు జగన్నాథరెడ్డి, బాలస్వామి రెడ్డి ఉన్నారు. శ్రీను కుటుంబ సభ్యులకు వారు సానుభూతిని ప్రకటించారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా

అడవులను తలపిస్తున్న గాలివీడు పెద్దచెరువు కట్ట

విశాలాంధ్ర-గాలివీడు : మండల కేంద్రం నుండి గ్రామాలకు వెళ్లే రహదారులు అడవులను తలపిస్తున్నాయని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. మండల కేంద్రమైన గాలివీడు నుండి మదనపల్లె వెళ్లే గాలివీడు పెద్ద చెరువు కట్ట రహదారి ఇరువైపుల కంపచెట్లు దట్టంగా పెరిగి అడవులను సైతం మరిపిస్తున్నాయని రహదారి లో ప్రయాణించే వాహనదారులు, ప్రజలు తెలియచేస్తున్నారు. ఇదే రహదారిపై ప్రతిరోజు వాహనాలు వందలాదిగా తిరుగుతూ ఉంటాయని బస్సులు, లారీలు, ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనదారులు వచ్చేటప్పుడు, వెళ్లేటప్పుడు రోడ్డుకిరువైపులా కంపచెట్లు దట్టంగా పెరిగి రహదారి మూసుకుపోవడంతో, మూలమలుపు వద్ద ఎదురుగా వచ్చే వాహనాలను గమనించకపోతే వాహనదారులకు ప్రమాదాలు జరుగుతాయిమోనని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.ఇదే రహదారిలో ప్రజా ప్రతినిధులు, అధికారులు రోజు రహదారి గుండా ప్రయాణిస్తూ దట్టంగా పెరిగిన కంపచెట్లు చూసుకుంటూ పోతున్నారే తప్ప దట్టంగా పెరిగిన కంపచెట్లు తొలగించే ఆలోచన లేకపోవడంతో ప్రజలను ప్రతి ఒక్కరిని విస్మ యానికి గురిచేస్తుంది. రోడ్డుకిరువైపులా దట్టం గా కంప చెట్లు పెరిగి వాహనదారులు పడుతు న్న ఇబ్బందులను ప్రజాప్రతినిధులు గుర్తించి ఎటువంటి ప్రమాదాలు జరగక ముందే దట్టము గా పెరిగిన కంప చెట్లను తొలగించేందుకు అధికారులకు, మండల ప్రజాప్రతినిధులకు ఆదేశాలు జారీ చేసి తక్షణమే దట్టంగా పెరిగిన కంపచెట్లు తొలగించి వాహనదారులు పడుతున్న ఇబ్బందులను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

మృతుని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాం: టీడీపీ

విశాలాంధ్ర-రామాపురం : మృతుని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ ఆర్. రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని గోపగుడి పల్లె పంచాయతీ గొల్ల పల్లె కు చెందిన టిడిపి కార్య కర్త వెంకటేష్ గుండె పోటుతో మరణించిన విషయం తెలిసి ఆయన భౌతిక కాయాన్ని ఆదివారం సందర్శించి ఘన నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ప్రారంభమైన సీబీఏ పరీక్షలు

విశాలాంధ్ర-సంబేపల్లె : తర్వాత గదిలో విద్యార్థి సామర్థ్యాలను అంచనా వేయడానికి ఉద్దేశించిన సీబీఏ క్లాస్ రూమ్ బేస్డ్ అసెస్మెంట్-తరగతి గది ఆధారిత మూల్యాంకనం పరీక్షలు బుధవారం పాఠశాలలో ప్రారంభమయ్యాయని ప్రధానోపాధ్యాయులు నర్సింహా రెడ్డి అన్నారు. ఈ సీబీఏ పరీక్షలలో ఓఎంఆర్ షీట్లను ఎలా నింపాలో మొదట విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల లో ఉన్న సామర్థ్యాలను అంచనా వేయడానికి ఈ పరీక్షలు ఉపయోగపడ తాయన్నారు. విద్యార్థుల సామర్థ్యాన్ని బట్టి వారి భవిష్యత్తు చదువులకు పాఠశాల స్థాయిలోనే పటిష్ట పునాదిపడేలా చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు.

టీడీపీ రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెక్రటరీగా షామీర్

విశాలాంధ్ర-పెనగలూరు : టీడీపీ రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెక్రటరీగా పెనగలూరుకు చెందిన షేక్ షామీర్ బాష నియమితులయ్యారు. ఈయన పెనగలూరు మండల మాజీ కో-ఆప్షన్ సభ్యు లుగా పనిచేశారు. ఈ సందర్భంగా షామీర్ బాషా మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యలపై అలుపెరుగని పోరాటానికి తాను ఎప్పుడు సిద్ధంగా ఉంటానని తెలిపారు.

పట్టు పరిశ్రమపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-సంబేపల్లె : పట్టు పరిశ్రమలో ప్రభుత్వం ఇస్తున్న రాయితీని ఉపయోగించి రైతులు లాభాలు పొందాలని సెరికల్చర్ ఏడీ రవీంద్రనాథ్ తెలిపారు. మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రంలో పట్టు రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ 2022-23 గాను 144 ఎకరాల కు 55 మంది రైతులు నూతనంగా ప్లాంటేషన్ చేసి నట్లు తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లో పట్టుగూళ్ల ధర నిలకడగా ఉందని కేజీ రూ.700 సరాసరి నికర ఆదాయం లభిస్తోందన్నారు. రాయచోటి డివిజన్లో పట్టు రైతులు 20 లక్షల మల్బరీ మొక్కలను సాగు చేస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల రైతులు ఆయా గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలను సంప్రదించి మల్బరీ సాగు వైపు మొగ్గు చూపాలని కోరారు. ఈకార్యక్రమంలో పట్టు పరిశ్రమ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జేఎన్టీయుఏ బాస్కెట్‌బాల్ టీంకు మిట్స్ విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర - మదనపల్లె : మదనపల్లె సమీపంలో గల మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ &సైన్స్ (మిట్స్ కళాశాల) నందు బి.టెక్ చదువుతున్న విద్యార్థులు అనంతపురం జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ బాస్కెట్ బాల్ టీంకు ఎంపికయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ జేఎన్ టీయుఏ ఇంటర్ యూనివర్సిటీ బాస్కెట్ బాల్ టీంలో భరత్వాజ్, నిహిత కృష్ణ,లక్ష్మి తన్విజలు ఆడతారని ఆయన అన్నారు. ఎంపికయిన విద్యార్థులను కళాశాల కరెస్పాండెట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, ఫిజికల్ డైరెక్టర్ దామోదరన్ తదితరులు అభినందనలు తెలియజేశారు.

పట్టపగలే చోరీ

విశాలాంధ్ర-నందలూరు :: మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలోని టంగుటూరు రోడ్డులో ఉన్న కీర్తి మెడికల్ స్టోర్ నందు ఆదివారం మధ్యాహ్నం పదివేల రూపాయలు చోరీకి గురైంది. వివరాలు ఇలా ఉన్నాయి. కీర్తి మెడికల్ షాప్‌లో పనిచేస్తున్న విజయ్ అనే వ్యక్తి మధ్యాహ్నం భోజనానికి వెళ్తూ క్యాష్ బాక్స్‌కు తాళాలు వేసి పక్క బాక్స్‌లో పెట్టి భోజనానికి వెళ్ళాడు. ఇదే అదునుగా దొంగ మందుల దుకాణంలోకి చొరబడి క్యాష్ బాక్స్ తాళాలు తెరిచి పదివేల రూపాయలను చోరీ చేసి తీసుకెళ్లాడు. మొత్తం ఈ దృశ్యం మందుల దుకాణంలోని సీసీ కెమెరాలో నిక్షిప్తమైంది. యజమాని ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు చోరీ జరిగిన దుకాణాన్ని పరిశీలించి ఈ చోరీపై దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

విశాలాంధ్ర-చిన్నమండెం : మండలంలోని దిగువగొట్టివీడు గ్రామం రామా పురం బస్టాప్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలైనట్లు పోలీ సులు తెలిపారు. వారి కథనం మేరకు.. ద్విచక్రవా హనంలో లక్ష్మీపతి, వెంకటరమణలు గాలివీడుకు వెళ్తుండగా చాకిబండ నుంచి వస్తున్న కారును ఢీకొందన్నారు. ఈ ప్రమాదంలో గాయపడ్డ క్షత గాత్రులను 108 సాయంతో రాయచోటికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు పోలీసులు తెలిపారు.

సంక్షేమ పథకాలకు నాంది ప్రజా సంకల్ప యాత్ర

వైసీపీ శ్రేణుల సంబరాలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సంక్షేమ పథకాలకు న జగన్ ప్రజా సంకల్పయాత్ర నాంది పలికింది. వైఎస్ జగన్ ప్రజా సంకల్ప యాత్ర ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు,ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు వేడుకలను నిర్వహించారు.రాయచోటి పట్టణంలోని బస్ స్టాం డ్ సమీపంలోని దివంగత ముఖ్యమంత్రి వై ఎస్ ఆర్ విగ్రహానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్లు ఫయాజ్ బాష, ఫయాజుర్ రెహమాన్, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లు వందాడి వెంకటేశ్వర్లు, తబ్రెజ్ ఖాన్, మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి, మండల బిసి నాయకుడు పల్లపు రమేష్, హబీబుల్లా ఖాన్, బేపారి మహమ్మద్ ఖాన్, జాకీర్, ఫయాజ్ అహమ్మద్, కసిరెడ్డి వెంకట నరసింహా రెడ్డి, కొలిమి ఛాన్ బాష,జిల్లా వ్యవసాయ సలహా సంఘ సభ్యుడు దిన్నెపాడు రవిరాజు,జానం రవీంద్ర యాదవ్,సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, గౌస్ ఖాన్, రౌనక్, రియాజ్, అల్తాఫ్, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, అజ్మతుల్లా ఖాన్, కో ఆప్షన్ హజరత్ ఖాదర్ వలీ,గువ్వల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు దర్గాలో జెండా గంధోత్సవం

విశాలాంధ్ర- రామాపురం : మండలంలోని నీలకంఠ రావుపేట సమీపానగల శ్రీ శ్రీ సద్గురు దర్గా దర్బార్‌అలీ వలీబాబా గార్ల జండా గందోత్సవం సోమవారం నిర్వహిస్తు న్నట్లు దర్గా స్వామి నిర్వాహకులు తెలిపారు. 1957 58 సంవత్సరంలో దర్గా పీఠాధి పతి అయిన శ్రీ సద్గురు దర్గా స్వామీజీ దర్గాలో సుమారు 700 సంవత్సరాల చరిత్ర కలిగిన ఏకైక జువి వృక్షం వద్ద దర్బార్షా బాబా సమాధులతోపాటుగా ఇక్కడ కూడా ధూప దీప నైవేద్యాలు నిత్యం రెండువేల లా చేసేవారని వారు తెలిపారు.పవిత్ర కార్తీక మాసంలో దస్తగిరి నెలలో గార్మి సందర్భంగా ఇక్కడ జండాతో పాటుగా గందోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా ఉందని వారు పేర్కొన్నారు. దీనిని చిన్న ఉరుసుగా అభిమానించారు. సోమవారం సాయంత్రం సద్గురు దర్బార్ బాబా భక్తులు అందరూ హాజరై ఈ గందోత్సవంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా నిర్వాహకు లు కోరారు.

సంతాన ప్రదాయిని శ్రీరెడ్డెమ్మ తల్లి

విశాలాంధ్ర- గుర్రంకొండ: మండలం చెర్లోపల్లి గ్రామంలో వెలసిన శ్రీ రెడ్డెమ్మ దేవతా దేవస్థానము నందు భక్తులు అమ్మవారిని దర్శించుకోవడానికి బారులు తీరారు. అర్చకులు ఆదివారం ఉదయం అమ్మవారికి అభిషేకం చేసి, సర్వాంగ సుందరంగా అలంకరించి, విశేష పూజలు చేసి, భక్తులకు దర్శనం కల్పించారు. సంతానం కోరుకొనే మహిళలు పుష్కరిణిలో పవిత్ర స్నానమాచరించి వరపడి, అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఆలయ చైర్మన్, శ్రీ నరసింహారెడ్డి గారు,మరియు ఈఓ శ్రీమతి మంజుల పర్యవేక్షించారు.

నేర నియంత్రణకు ప్రజల సహకారం అవసరం

విశాలాంధ్ర -మదనపల్లి : టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎస్ మురళీకృష్ణ .అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు మరియు మదనపల్లి ఇన్చార్జి డిఎస్పి రవి కుమార్ గారి యొక్క ఆధ్వర్యంలో మదనపల్లి ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని నీరుగట్టువారిపల్లి రాజా నగర్, రెడ్డిస్ కాలనీలలో మదనపల్లి సబ్ డివిజన్ పోలీసు అధికారులు మరియు సిబ్బందితో కలిపి మదనపల్లి టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎస్ మురళీకృష్ణ కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఈ ప్రాంతాలలో సోదాలు నిర్వహించి రికార్డులు సరిగ్గా లేని 31 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్డెన్ సెర్చ్ లో మదనపల్లి సబ్ డివిజన్ సంబంధించిన ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

మదనపల్లిలో టీడీపీ జెండా ఎగరాలి

విశాలాంధ్ర - రామసముద్రం : ఎన్నికలు ఎప్పుడు వచ్చినా మదనపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం జెండా ఎగరాలని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సూచించినట్లు రాజంపేట పార్లమెంట్ కోశాధికారి సీతప్ప తెలిపారు.మంగళగిరి కేంద్ర పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుని కలిసినట్లు సీతప్ప తెలిపారు.మదనపల్లిలో పార్టీ స్థితిగతులపై అడిగినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలో టిడిపిని మరింత బలోపేతం చేసి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించుకుని వచ్చే బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపైన నాయకులపైన ఉందని అధ్యక్షుడు చెప్పి నట్లు పేర్కొన్నారు.వచ్చే శాసనసభ ఎన్నికలకు ఇప్పటి నుంటే సిద్ధం కావాలని ఆయన సూచించినట్లు తెలిపారు.

దళిత సదస్సును విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పీలేరు: ఈ నెల 8న జోన్-4-ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, రాజంపేట, చిత్తూరు పార్లమెంట్ల కార్య నిర్వాహక సమావేశం సదస్సునుహెూటల్ ఉదయ్ ఇంటర్నేషనల్(బస్టాండ్ ఎదురు) తిరుపతిలో ఏర్పాటు చేయడమైనదనిటీడీపీఎస్ సి సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ యర్రగుంట్లచంద్రయ్య,ఎస్ సి సెల్ విభాగం నాయకులు సుభాష్ తెలిపారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిలుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులుయం ఎస్ రాజు విచేయుచున్నారుజోన్-4కు సంభందించిన ఎస్ సి సెల్, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు విచ్చేసిఈ దళిత సదస్సును విజయవంతం చేయాలనీకోరారు.

జగన్ ప్రజా సంకల్ప యాత్ర ఓ సరికొత్త అధ్యాయం

విశాలాంధ్ర - బి.కొత్తకోట : రాష్ట్ర సీఎం వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడు హెూదా లో నిర్వహించిన ప్రజా సంకల్ప యాత్ర రాష్ట్ర చరిత్రలో సరికొత్త అధ్యాయమని వైసీపీ నాయకులు అభివర్ణించారు. ప్రజా సంకల్ప యాత్ర చేపట్టి నేటికి ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తంబళ్లపల్లె శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారనాథరెడ్డి ఆదేశాలతో ఆదివారం బి.కొత్తకోట పట్టణంలోని జ్యోతి చౌక్ నందు గల డా.అంబేద్కర్ విగ్రహం ఎదుట సంబరాలు చేసుకున్నారు. ఇందులో భాగం గా అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి, బాణా సంచా కాల్చి,కేక్ కటింగ్ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.ఎస్ ఫయాజ్,మాజీ ఉపసర్పంచ్ మాలిక్, నక్కా మహేష్, బీరంగి ఎంపిటిసి యల్లప్ప,ఉప సర్పంచ్ శంకర,అన్నమయ్య జిల్లా ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ నాయకులు కె.వి. రమణ,బి.కొత్తకోట మండల సోషియల్ మీడియా కన్వీనర్ పవన్ రాయల్,మధుకర్ రెడ్డి,సమీవుల్లా,సాబు,సాదిక్ వల్లి, రమేష్ పాల్గొన్నారు.

పశు విజ్ఞాన బడి

విశాలాంధ్ర-పెనగలూరు : మండలంలోని కట్టావారిపల్లి పంచాయతీ, కొండప్రాంతంలో ఉన్న మల్లాలమ్మ దిన్నె ఎస్టీ కాలనీలో పశువైద్యాధికారులు పశు విజ్ఞానబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పశు వైద్యశాల డిప్యూటీ డైరెక్టర్ అబ్దుల్ ఆరీఫ్, పశు వైద్యశాల ఏడీ కేడీ వరప్రసాద్, కాకర్లవారిపల్లి పశు వైద్యాధికారి డాక్టర్ వేదవతి తదితరులు పాల్గొన్నారు. డాక్టర్లు ఎస్టీ కాలనీలోని మేకలను పరిశీలించి వాటికి మందులను వేశారు. వర్షాకాలంలో మేకలు, గొర్రెలు ఎలా పెంచుకోవా లనే అంశంపై పలు సూచనలు, సలహాలిచ్చారు. అలాగే కోళ్ల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కోళ్లకు తెగుళ్లు రాకుండా మం దులను పంపిణీ చేశారు.

మొక్కలు నాటిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజాసంకల్ప పాదయాత్ర చేపట్టి 5 సంవత్సరాలు పూర్తిచేసుకున్న శుభ సందర్భంగా ఆదివారం వైసిపి ట్రేడ్ యూనియన్ నాయకులు కొప్పల శంకరయ్య అద్వర్యంలో పేద, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం వద్ద ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు మొక్కలు నాటారు. ఈ ధ్వజారెడ్డి, శివసాయి, సిఐ ఎస్ విశ్వనాథరెడ్డి, ఎస్ఐ మోహన్ కుమార్ గౌడ్, జడ్పిటిసి రత్నమ్మ, మాజీ జెడ్పిటిసి రాజేశ్వరి, ఎంపీటీసీలు ఆంజనేయులు, రౌఫ్, రమేష్ బాబు, మహేశ్వర రెడ్డి, వినోద్ కన్నా, ఆదాం సాహెబ్, చందు పాల్గొన్నారు.

విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన యాత్ర : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు కొనియాడారు. ప్రజాసంకల్పయాత్రకు ఆదివారంతో సరిగ్గా ఐదు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కోడూరు టౌన్ లో ఆదివారం ఉదయం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. అక్కడనుండి టోల్ గేట్ వద్ద వైయస్సార్ విగ్రహం వరకు పాదయాత్ర కొనసాగించి అక్కడ వైయస్సార్ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సుకుమార్ రెడ్డి, ధ్వజారెడ్డి, హేమనవర్మ, శ్రీనివాసులు రెడ్డి, జడ్పిటిసి రత్నమ్మ, అన్వర్ భాష, ఆదాం సాహెబ్, శివసాయి, రమేష్ బాబు, సుదర్శన్ రాజు, సుబ్బరామరాజు, మాజీ జెడ్పిటిసి రాజేశ్వరి, ముజీబ్, లక్ష్మీకర్, సర్పంచులు శివయ్య, హరికృష్ణ రెడ్డి, శ్రీరాంవినోద్, కృష్ణారెడ్డి, గోపి, సుబ్రహ్మణ్యం రాజు, రమేష్ వర్మ,విష్ణు తేజరెడ్డి, రామకృష్ణ, రమణ, మహిళా మణులు లక్ష్మీనారాయణమ్మ, అరుణ, ఎంపీటీసీలు ఆంజనేయులు, రౌఫ్, జనార్దన్ రాజు, రాజేంద్ర రాజగోపాల్, చంద్రశేఖర్, విజయ్ కుమార్ రెడ్డి, శంకరయ్య, వినోద్ కన్నా, డివి రమణ, రఘు, సిద్దయ్య, పాల్గొన్నారు.

ప్రజా రంజక పాలన కొనసాగిస్తున్న సీఎం జగన్

విశాలాంధ్ర - రామసముద్రం : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజా రంజక పాలన కొనసాగిస్తున్నారని ఎంపీపీ కుసుమకుమారి, సింగిల్ విండో అధ్యక్షుడు కేశవరెడ్డి,వైస్ ఎంపీపీ వెంకట రమణారెడ్డిలు తెలిపారు. ఆదివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేసి ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఇందులో భాగంగా స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ భాస్కర్ గౌడ్, కృష్ణారెడ్డి, సర్పంచులు రెడ్డప్ప నాయుడు,ఉదయ శంకర్ రెడ్డి,నంద కుమార్ రెడ్డి,సిరాజ్ బాషా, మహబూబ్ బాషా, నారాయణస్వామి,శివ పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర - రామసముద్రం : వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం రామసముద్రం మండలంలో చోటు చేసుకుంది.పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.మండల కేంద్రమైన రామసముద్రం పంచాయతీ, కుంతల పేట గ్రామానికి చెందిన లేట్ లక్ష్మన్న కుమారుడు చంద్ర (38) వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నా డు.ఈ నేపథ్యంలో ఆదివారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు.గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హుటాహుటిన మదనపల్లె జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.అప్పటికే మృతి చెందినట్లు అక్కడ వైద్యులు ధ్రువీకరించారు. మృతునికి భార్య నాగరత్న,కుమారుడు అనూష్ ఉన్నారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ట్లు తెలిపారు.

రూ.15 వేలు వేతనం పెంచుతూ జీఓ విడుదల చేయాలి

విశాలాంధ్ర - రాజంపేట: ఆశా కార్యకర్తలకు 15 వేల రూపాయలు వేతనం పెంచుతూ జీఓ విడుదల చేయాలని ,ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి,జీఓ నెంబర్ 21 ని రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. ఆదివారం రాజంపేట ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐటీయూసీ రాజంపేట పట్టణ సమితి సమావేశం సికిందర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి యం.ఎస్ రాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశా కార్యకర్తల ఇంట్లో కుటుంబ సభ్యులు అనారోగ్యానికి గురైనా కుటుంబ సభ్యులను పట్టించుకోకుండా గర్భవతులకు, బాలింతలకు ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలకు వేతనాలు పెంచకుండా తక్కువ వేతనాలతో గొడ్డు చాకిరీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయించుకుంటున్నారని వారు ఆరోపించారు. ఆశాలకు సెలవులు ఇవ్వకుండా కొంత మంది మెడికల్ ఆఫీసర్లు ఇబ్బందులు పెడుతున్నారని,ఆశాల దగ్గర ఆశా చేయరాని పనులు చేయిస్తున్నారని,పని ఒత్తిడి తగ్గించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు సరోజమ్మ, మురళి, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు లలిత కుమారి,రెడ్డమ్మ, వెంకట సుబ్బమ్మ, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు యల్లారెడ్డి, వెంకటయ్య, నాగేశ్వరరావు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో వరుస దొంగతనాలు

భయభ్రాంతుల్లో ప్రజలు

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట పట్టణంలో ఇటీవల జరుగుతున్న వరుస దొంగతనాలతో పట్టణ ప్రజలు, దుకాణాల యజమానులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. అర్ధరాత్రి సమయంలోనే వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. గురువారం మూడు ద్విచక్ర వాహనాలు చోరీ కి గురయ్యాయి. శుక్రవారం ఏ టీ ఎం సెంటర్లు, శనివారం రాత్రి ఆర్ ఎస్ రోడ్డు లోని బాలాజీ బేకరీ, ఏ-1 చికెన్ సెంటర్ మరియు కె.పి.ఆర్ బట్టల షాపులో చోరీ జరగడంతో పట్టణం లోని ప్రజలు తీవ్రంగా అభద్రతా భావానికి లోనవుతున్నారు. దొంగలు దుకాణాల తాళాలు, షట్టర్లు పగులగొట్టి దొంగతనానికి పాల్పడ్డారు. రాత్రి వేళల్లో పోలీసులు నిరంతరాయంగా గస్తీ తిరుగుతున్నా పోలీసుల కళ్లుగప్పి దొంగలు తమ పని తాము చేసుకుపోతున్నారు. దీనితో పట్టణంలో వరుస దొంగతనాలతో షాపుల యజమానులు లబోదిబోమంటున్నారు. ఈ దొంగతనాలకు సంబందించి పట్టణ పోలీసులు ప్రత్యకంగా నిఘా ఉంచి దొంగలను పట్టుకునే దిశగా ప్రయత్నాలు సాగిస్తున్నారు. దీనికి సంభందించి సీసీ టీవీ పుటేజీ ని పరిశీలించి దొంగను పట్టుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఐతే ఈ వరుస దొంగతనాలకు పాల్పడుతున్నది ఒక్కరేనా, వేర్వేరు వ్యక్తులా అన్నది తేలాల్సి ఉన్నది.

జగనన్న సంకల్పయాత్ర స్ఫూర్తిదాయక:ఎమ్మెల్యే

విశాలాంధ్ర - మదనపల్లి రూలర్: మదనపల్లి నియోజకవర్గం తట్టివారి పల్లి గ్రామంలో ప్రజా సంకల్ప యాత్ర ఐదు సం వత్సరాలు పూర్తయిన సందర్భంగా మదనపల్లి శాసనసభ్యులు గౌరవనీయులైన ఎం నవాజ్ భాషా ఆధ్వర్యంలో స్థానిక తటివారి పల్లి గ్రామంలోని వైయస్సార్ విగ్రహం దగ్గర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ఇడుపులపాయ నుంచి ఇచ్చాపురం వరకు పాదయాత్ర నిర్వహించడంతో ప్రజా సమస్యలను అడుగడుగునా నిత్పక్షపాతంగా చూశారన్నారు. వాటిని నెమరేసుకుని నవరత్నాలను సంకల్పంగా కొనసాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు. ఏపీఎండిసి చైర్మన్ షమీం అస్లాం , మదనపల్లి మున్సిపల్ చైర్మన్ మనూజ కిరణ్ రెడ్డి , వైస్ చైర్మన్ జింక చలపతి గ, మున్సిపల్ కౌన్సిలర్లు, వసీం అక్రమ్ మదనపల్లి మండల జడ్పీటీసీ డి ఉదయ్ కుమార్ మదనపల్లి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ తట్టి శ్రీనివాసులు రెడ్డి తట్టివారి పల్లి గ్రామ సర్పంచ్ శ్రీమతి శ్రీ సిద్ధల దీప వేమారెడ్డి మాజీ సర్పంచ్ సిద్దల వేమారెడ్డి గారు, తట్టివారి పల్లి గ్రామ వార్డు మెంబర్స్, నియోజకవర్గ ప్రజలు మరియు ఆర్మీ గ్రూప్ అడ్మిన్స్ మరియు గ్రూప్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా జరుపుకున్నారు.

నవరత్నాల అమలు జగన్ ప్రభుత్వనికే సాధ్యం: ఎమ్మెల్యే చింతల

విశాలాంధ్ర-పీలేరు: వంద శాతం నవ రత్నాల అమలు జగన్ ప్రభుత్వనికే సాధ్యంమని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం పీలేరు మండలం తలపల నందుగుండాల మల్లెశ్వరస్వామి గుడినందు ప్రత్యేకపూజలునిర్వహించచడంజరిగింది.పీలేరు మండలం తలపల పంచాయతీ అడవిపల్లి నందు వైకాపా లీడర్ మల్లి రెడ్డిమనవారాలు పర్ణిక రెడ్డి తలనీలలు ఫంక్షన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజాసంకల్ప యాత్ర ప్రారంభించి నేటికి ఐదు సంవత్స రాలు పూర్తి చేసుకున్న సందర్భంగాపీలేరు నియోజకవర్గ పరిధిలోని పీలేరు మండలంజాండ్ల పంచాయతీలో కేక్ కటింగ్ చేసినాయకుల కు, కార్యకర్తలకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏపీడీసీఎం డైరెక్టర్ హరీష్ రెడ్డి,పీలేరు సర్పంచ్ యంగ్ స్టార్ హబీబ్ బాషా,వైసీపీ మండల కన్వీనర్ దండు జగన్మోహనరెడ్డి, ఎంపీటీ సీ స్టాంపుల నరసింహారెడ్డి, ఆనంద్, చక్రపాణి రెడ్డి, అభిద్, కాలనీ చిన్న,తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సంకల్పం స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర - వాల్మీకిపురం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు చేపట్టిన పాద యాత్ర సంకల్పం పార్టీ నాయకులు, శ్రేణులకు స్ఫూర్తిదాయకం కావాలని వాల్మీకిపురం మాజీ జడ్పిటిసి చింతల శివానందరెడ్డి, ఉప సర్పంచ్ బిడ్డల కేశవరెడ్డి, మైనారిటీ నాయకుడు అబ్దుల్ కలీమ్ అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప పాదయాత్ర ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం వాల్మీకిపురంలో వైసీపీ నాయకులు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే స్థానిక చౌడేశ్వరి వృద్ధా శ్రమంలో వృద్ధులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమా ల్లో సర్పంచ్ గంగులమ్మ, వైసీపీ నాయకులు శ్రీధర్ రాయల్ , ఆనంద్, శివారెడ్డి, శ్రీనివాసులు, రఘు, రమేష్, చికెన్‌మస్తాన్, సైఫుల్లా, అమీన్‌పీర్, మదన్మోహన్‌రెడ్డి, రవిపాల్గొన్నారు.

సౌమ్యనాథ సేవా ట్రస్టు కు విరాళం

విశాలాంధ్ర-నందలూరు :: జిల్లాలో ప్రసిద్ధి గాంచిన చారిత్రాత్మక నందలూరు శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయం వద్ద ఉన్న శ్రీ సౌమ్యనాథ సేవ ట్రస్ట్ నిత్య అన్నదానానికి మాధవరం వాస్తవ్యులు కీర్తిశేషులు బోడిచర్ల కృష్ణయ్య జ్ఞాపకార్థం కుమారుడు శ్రీనివాసులు 25,116/-లు శాశ్వత చందా విరాళములు ట్రస్టు అధ్యక్షుడు ఎద్దుల సుబ్బరాయుడు, కోశాధికారి చక్రాల రామసుబ్బన్నకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు మాట్లాడుతూ ప్రతి శని, ఆదివారములలో అన్నదానము చేస్తున్నామని తెలియజేశారు. త్వరలో నిత్యాన్నదానం చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నామని అన్నారు. అన్నదానానికి సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పల్లె సుబ్రహ్మణ్యం, జంగం శెట్టి సుబ్బయ్య, సుబ్బరామయ్య, శ్రీధర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదును నిష్పాక్షికంగా నిర్వహించాలి

- ఎస్‌టియు రాష్ట్ర కార్యదర్శి ఆర్.వి.రమణ

విశాలాంధ్ర - మదనపల్లె : రాష్ట్రంలో జరుగబోవు ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్ నమోదు ప్రక్రియలో అక్రమాలు జరుగుతున్నట్లు ఏపీ ఎస్టీయు దృష్టికి వచ్చిందని, ఈ నేపథ్యంలో ప్రైవేటు విద్యాసంస్థల ద్వారా ఓటరుగా నమోదు కావడానికి ఫారం 19 దరఖాస్తులు మండల, జిల్లా విద్యాశాఖ అధికారికి సమర్పిస్తామని వీటి పరిశీలనలో విద్యాశాఖ అలక్ష్యం వహిస్తోందనే ఆరోపణలు ఉన్నాయని ఎస్టీయు రాష్ట్ర కార్యదర్శి ఆర్.వి.రమణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు ఉపాధ్యాయుల ఓటర్ నమోదులో ఈ అంశాలను తప్పక పరిశీలించాలన్నారు.ఎమ్మెస్ నెంబర్ ఒకటి విద్య ప్రకారం గుర్తించబడిన ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామకం,జిల్లా విద్యాశాఖ అధికారిచే పాఠశాల అనుమతి గుర్తింపు ఇచ్చే సందర్భాలలో,నియమిత జాబితాను ఆమోదిస్తున్నారన్నారు. ఆ ఉత్తర్వుల కాఫీని ఫారం 19కి జత చేయాలని,ప్రైవేట్ పాఠశాలలో పనిచేయు ఉపాధ్యాయులకు నియమించబడిన రోజు నుండి పీఎఫ్ ఖాతా ప్రారంభించ బడిందా? పాఠశాల యాజమాన్యం ప్రతినెల వారి ఖాతాలకు పిఎఫ్ జమ చేస్తుందా? తగిన ఆధారాల పి.ఎఫ్ వార్షిక స్టేట్‌మెంటుని అభ్యర్థి, అధికారుల పరిశీలనకు సమర్పించాలన్నారు. కొన్ని ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయ శిక్షణ పొందిన అభ్యర్థుల సర్టిఫికెట్లతో శిక్షణ పొందని అభ్యర్థులను తక్కువ వేతనంతో ఉపాధ్యాయులుగా నియమించుకున్న దృష్టాంతాలు గతంలో ఉన్నాయని, అభ్యర్థుల ఫోటో ఐడెంటిటీని కూడా వ్యక్తుల ప్రత్యక్ష హాజరుతో పరిశీలించుకుని విద్యాశాఖ అధికారులు ధ్రువీకరించాలని, సదరు పాఠశాలల రెన్యువల్ ఆఫ్ రికగ్నిషన్ సందర్భం లో సమర్పించిన యుజిసి రికగ్నైజ్డ్,బిఈడి సర్టిఫికెట్లు, ప్రస్తుతం అభ్యర్థులు సమర్పించిన సర్టిఫికెట్స్ ఒకటైనా పరిశీలించాలన్నారు. నకిలీ అప్లికేషన్ సర్టిఫికెట్లు సమర్పించిన వ్యక్తులపై అటస్టేషన్ చేసిన అధికారులపై దరఖాస్తులను ఫార్వర్డ్ చేసిన ప్రిన్సిపాల్,ప్రధాన ఆచార్యులపై చట్టపరంగా చర్యలు తీసుకొనవచ్చునని ఒక ధ్రువీకరణ పత్రాన్ని అభ్యర్థుల నుండి సేకరించా లని, జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల లోని ఆదర్శ ఉపాధ్యాయులు కనీసం 30 మందిచే ఒక కమిటీని ఏర్పాటు చేసి అభ్యర్థుల అప్లికేషన్లను స్క్రూటీని చేసిన తర్వాత మండల విద్యాశాఖ అధికారులు జిల్లా ఉప విద్యాశాఖ అధికారులచే పరిశీలింప చేయాలన్నారు. భవిష్యత్తులో జిల్లాలలో ఏ ఒక్క నకిలీ ఓటరైన గుర్తించబడిన ఎడల సంబంధిత విద్యాశాఖ అధికారులపై చట్ట పరమైన చర్యలకు ఎస్టీయు ఏపీ ఉపక్రమిస్తుందని ముందస్తుగా జిల్లా విద్యాశాఖ అధికారులకు ఆయన తెలిపారు.

భక్త కనకదాస జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

విశాలాంధ్ర - మదనపల్లె : భక్త కనకదాస జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించు కుందామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం దక్షిణభారతదేశ అధ్యక్షులు, కురబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు పిలుపు నిచ్చారు. ఆదివారం తన నివాసంలో కురుబ సంఘం ప్రతినిధులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ భక్త కనకదాస జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందన్నారు. దీంతో నవంబర్ 11 నుండి డిసెంబర్ 27 వరకు అన్నమయ్య జిల్లాలో ప్రతి గ్రామం, మండలం, నియోజకవర్గాల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. డిసెంబర్ 27న కురబలకోట మండలం,కెఎస్ఆర్ కళ్యాణ మండపంలో అన్నమయ్య జిల్లా భక్త కనకదాస జయంతి ముగింపు ఉత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో పుంగనూరు,పలమనేరు,వి.కోట తదితర ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారని అయితే తంబళ్లపల్లి నియోజకవర్గంలో సరిగ్గా నిర్వహించలేక పోయామన్నారు. ఈ ఏడాది ఆ కొరతను తీర్చేందుకు కురబల చరిత్ర కలిగిన కురబలకోట మండలంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ ముగింపు వేడుకలకు రాజ్యసభ సభ్యులు,బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య, కర్ణాటక రాష్ట్రం నుండి మంత్రులు, ఎంపీలు ఎమ్మెల్యేలు, ఏపీ మంత్రి ఉష శ్రీ చరణ్, ఎంపీలు, ఎమ్మెల్యేలు హాజరవు తున్నారని ఆయన పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా కురబకుల బాంధవులు, ప్రముఖులు, కురబ కులస్తులు అధిక సంఖ్యలో హాజరై మన ఐకమత్యాన్ని చాటుకుందామని, భక్త కనకదాసు జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కురబ కార్పొరేషన్ డైరెక్టర్ కొప్పల నరసింహులు, కురబ సంఘం ప్రతినిధులు కప్పల నాగరాజు,మర్రిపాటి రమేష్,బి.జనార్దన్ గౌడ్,బి.గంగాధర్, శ్రీనివాసులు,శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

యువతకు ఉపాధి కల్పనే టిడిపి ఎన్ఆర్ఐ విభాగం ధ్యేయం

- పర్యవేక్షకులు రాజశేఖర్ స్పష్టం

విశాలాంధ్ర - మదనపల్లె : నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడానికి ఎన్.ఆర్.ఐ టిడిపి విభాగం శిక్షణ ఇచ్చి విదేశాలలో ఉద్యోగాలు కల్పిస్తోందని టిడిపి ఎన్.ఆర్.ఐ.ఉద్యోగ విభాగం పరిశీలకులు రాజశేఖర్ స్పష్టం చేశారు.ఆదివారం దేవతా నగర్ రాజంపేట పార్లమెంటు టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇంటర్వ్యూలకు ముఖ్య అతిథిగా రాజశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ, యువకులు విదేశాలలో ఉద్యోగాలు పొందడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు ఎన్.ఆర్.ఐ టిడిపి విభాగం వారు ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. యూదులు ఇజ్రాయెల్ వాసులు ఉపాధిలో ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉన్నారని,రాబోవు 20 సంవత్సరాలలో భారతీయులు వారినే అధిగమించాలనేదే చంద్రబాబు సంకల్పమన్నారు.టిడిపి ఎన్.ఆర్.ఐ విభాగం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతి, యువకులకు చేసే పనిలో శిక్షణ,లాంగ్వేజ్ సమస్యలు తలెత్త కుండా అన్నింటా ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అమరావతిలోని టిడిపి సెంట్రల్ కార్యాలయంలో శిక్షణ ఇవ్వడంతోపాటు మధ్యాహ్నం భోజనం, టీ,కాఫీ, స్నాక్స్ ఇస్తారని వెల్లడించారు.ఇప్పటి వరకు పెద్ద సంఖ్యలో గల్ఫ్ దేశాలలో ఉద్యోగాలు కల్పించామని వివరించారు. నిరుద్యోగులు మోస పోకుండా టిడిపి ఎన్.ఆర్.ఐ విభాగాన్ని సంప్రదించి ఉద్యోగాలు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, రాజంపేట టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు పి సురేంద్ర యాదవ్,యాలగిరి దొరస్వామి నాయుడు,తెలుగు యువత నాయకులు రాటకొండ విష్ణువర్ధన్ రెడ్డి, రాటకొండ హర్షవర్ధన్ రెడ్డి, అయూబ్,నాదెండ్ల ఆరుణ్, బి.శ్రీరాములు, ఆది,రెడ్డి నారాయణ పాల్గొన్నారు.

పులి మోహన్ మృతి టిడిపికి తీరని లోటు

- నివాళులర్పించిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర - మదనపల్లె : టీడీపీ సీనియర్ నాయకులు,మదనపల్లె పట్టణ మాజీ అధ్యక్షులు పులిమోహన్ ఆదివారం ఉదయం గుండెపోటుతో మరణించడంతో పలువురు టిడిపి నాయకులు దిగ్భ్రాంతికి లోనయ్యారు.ఆయన మృతి పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.ముందుగా వారి నివాసానికి వెళ్లి నియోజకవర్గం నుంచి దొమ్మలపాటి రమేష్,టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె. వెంకటేష్ లు నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులను తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి దొరస్వామి నాయుడు,రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్, టీడీపీ నాయకులు నాదెండ్ల విద్యాసాగర్,మోడెం సిద్దప్ప, నీలకంఠ,మైనార్టీ నాయకులు మస్తాన్,ఆయుబ్ బాషా,బాబు నాయుడు,పూల మురళీ,సుధా, తెలుగు యువత నాయకులు అరుణ్ తేజ్ బాబ్ జాన్, పులి మోహన్ పార్థివదేహానికి నివాళులర్పించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

11 మంది కంటి రోగులకు ఆపరేషన్లు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి మండల పరిధిలోని చెన్నముక్కపల్లె గ్రామంలో గల లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం జరిగిన కంటి వైద్య శిబిరంలో 11 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లాలోని రాయచోటి నియోజకవర్గంతో పాటు రాజంపేట, రైల్వేకోడూరు, కె.వి.పల్లె, యర్రావారిపాలెం, కలకడ, కలికిరి, గుర్రంకొండ, పెద్దమండెం, కదిరి, చక్రాయపేట తదితర ప్రాంతాల నుండి వచ్చిన 30 మంది కంటి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించిన కంటి వైద్యులు అందులో అర్హులైన 11 మంది కంటి రోగులకు ఆపరేషన్లు చేశారు.అలాగే గతంలో ఆపరేషన్ చేయించుకున్న 40 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు,మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కంటి ఆసుపత్రి చైర్మన్ వై.వి స్వరూప గుప్తా,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెన్నూరు అన్వర్ భాష,కంటి వైద్యులు సురేష్ బాబు, భార్గవి, శశిబిందు,ఆప్తమాలిక్ అసిస్టెంట్ రాజగోపాల్ రెడ్డి,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

25న చలో ఢిల్లీని జయప్రదం చేయండి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, జాతీయ నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని, దేశంలో వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 25న చేపట్టనున్న చలో పార్లమెంట్ ను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వర్ రావు పిలుపు నిచ్చారు. ఆదివారం రాయచోటి పట్టణం లోని సీపీఐ పార్టీ కార్యాలయం నందు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షుడు తుమ్మల లవ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర విభజన చట్ట ప్రకారం 11 జాతీయ విద్యా సంస్థలను రాష్ట్రంలో ప్రారంభించిన నిధులు కేటాయించక పోవడం వలన మొండి గోడలకే పరిమితమయ్యాయి అన్నారు. ఈ తరుణంలో ఉపాధి హక్కులను కల్పించడానికి భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయి మెంట్ గ్యారెంటీ యాక్ట్ బిల్లును తీసుకురావడానికి, నూతన విద్యా విధానం పేరుతో విద్యా కాషాయ కరణ కుట్రలను తిప్పి కొట్టడానికి ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ కోసం నూతన జాతీయ విద్యా విధానం 2020 బిల్లును రద్దు చేయాలని తదితర సమస్యల సాధనకై చలో పార్లమెంట్ మార్చ్ కు పిలుపులో భాగంగా విద్యార్థి యువత మేధావులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మాధవ్, జిల్లా ఉపాధ్యక్షుడు బ్రహ్మయ్య , గర్ల్స్ కన్వీనర్ సౌందర్య పాల్గొన్నారు.

జిల్లా మున్సిపల్ ఉద్యోగుల సంఘం కమిటీ ఎన్నిక

- అధ్యక్షునిగా రాయచోటి మున్సిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున

విశాలాంధ్ర-రాయచోటి టౌన్: అన్నమయ్య జిల్లా మున్సిపల్ ఉద్యోగుల సంఘం నూతన కమిటీని ఆదివారం జిల్లా కేంద్రం రాయచోటి లో ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక మున్సిపల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ మోహన్ రావు ఆధ్వర్యంలో ఎన్నికల అధికారి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహులు నూతన కమిటీని నియమించారు. జిల్లా అధ్యక్షులు గా రాయచోటి మున్సిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా హరినాథ్ (రాజంపేట), గిరిధర్ (మదనపల్లి),కార్యదర్శిగా పాండు రంగయ్య (మదనపల్లి), కోశాధికారిగా రెడ్డి మస్తాన్ (మదనపల్లి) లతో పాటు మొత్తం 17 మంది సభ్యులతో జిల్లా నూతన మున్సిపల్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసి యేషన్ ను నియమించారు. ఈ సందర్భంగా నూత నం గా ఎన్నికైన మల్లికార్జున మాట్లాడుతూ మున్సిపల్ ఉద్యోగులకు నిత్యం అందుబాటులో ఉంటు చట్టబద్ధ మైన, న్యాయపరమైన సమస్యలు ఎప్పటికప్పుడు కమిటీ సహాయం తో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.

పార్టీ కన్నతల్లి లాంటిది

- అన్ని జిల్లా కేంద్రాలలో వైసిపి కార్యాలయాలు ఏర్పాటు
- రాయచోటిలో భవన నిర్మాణాలకు భూమి పూజ చేసిన శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: కార్యకర్తలుకు, నాయకులకు పార్టీ కన్నతల్లి లాంటిదని వైసీపీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం రాయచోటి పట్టణంలోని వరిగ రోడ్డు మార్గంలో జరిగిన జిల్లా వైఎస్ఆర్ సిపి కార్యాలయ భవన నిర్మాణాల భూమి పూజలలో స్థానిక నాయకులుతో కలసి శ్రీకాంత్ రెడ్డి నిర్వహించారు.ఏఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి వైఎస్ఆర్ సిపి కార్యకర్త, నాయకుడు గర్వపడేలా జిల్లా కేంద్రాలలో 12 వేల చదరపు అడుగులలో జిల్లా వైఎస్ఆర్ సిపి కార్యాలయ భవన నిర్మాణాల నిర్మిస్తుండం శుభపరిణా మమన్నారు. పార్టీ అనేది శాస్వితమని, పార్టీని కన్నతల్లిగా భావించి, పార్టీని అంటిపెట్టుకున్న వారికి ఈ పార్టీ కార్యాలయం ఎంతో ఉపయోగ పడు తుందన్నారు.

26 జిల్లాలకు సంబంధించి జిల్లా పార్టీ కార్యాలయ భవన నిర్మాణాలు మొదలుపెట్టాలని గౌరవ సీఎం జగన్ రెడ్డి గారి ఆదేశాల నేపథ్యంలో మొట్టమొదటగా రాయచోటిలో నేడు భూమి పూజా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.భవన నిర్మాణ పనులను వచ్చే ఉగాది నాటికి గానీ, వచ్చే ఏరువాక సమయానికి పూర్తి చేస్తామని నిర్మాణ సంస్థ ప్రతినిధులు తెలిపారన్నారు. రాయచోటి జిల్లా కేంద్రం గా ఏర్పడడం, అందులో జిల్లా పార్టీ కార్యాలయం ఏర్పాటవు చుండడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఇది ఏ ఒక్కరి సొంతం కాదని, పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరికీ హక్కుగా ఉంటుందన్నారు. సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి కానీ, మీడియా సమావేశాల నిర్వహణకు , కాన్ఫెరెన్స్ హాల్ కానీ, జిల్లా వ్యాప్తంగా వచ్చే పార్టీ కార్యకర్తలు, నాయకులకు సౌకర్యంగా, అనుకూలంగా ఉండేలా పార్టీ కార్యాలయ భవన నిర్మాణాలు జరగను న్నాయన్నారు .వైసిపి కార్యకర్తగా అన్నమయ్య జిల్లాకు సంబంధించిన పార్టీ కార్యకర్తలు, నాయకులు,ఎంపి, ఎం ఎల్ ఏ లు, ఎం ఎల్ సి ల తరపున ఈ సందర్భంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి గారికి శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష,వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లు వందాడి వెంకటేశ్వర్లు, తబ్రెజ్ ఖాన్, హబీబుల్లా ఖాన్, బేపారి మహమ్మద్ ఖాన్, గాలివీడు ఎంపిపి జల్లా సుదర్శన్ రెడ్డి,రామాపురం వైస్ ఎంపిపి రవిశంకర్ రెడ్డి, నియోజక వర్గ బిసి సెల్ కన్వీనర్ నాగరాజు యాదవ్, మండల బిసి నాయక పల్లపు రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చెన్నూరు అన్వర్ బాష,మాజీ వైస్ చైర్మన్ విజయ భాస్కర్, కసిరెడ్డి వెంకట నరసింహా రెడ్డి, ఆసీఫ్ అలీఖాన్, జాకీర్,కొలిమి ఛాన్ బాష, ఫయాజ్ అహమ్మద్, సుగవాసి శ్యామ్,జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు దిన్నెపాడు రవిరాజు, ఆనంద రెడ్డి, రియాజ్, అల్తాఫ్, రాష్ట్ర కార్యదర్శి వడ్డీ వెంకట రమణా రెడ్డి, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, జానం రవీంద్ర యాదవ్,జాఫర్ అలీఖాన్,గౌస్ ఖాన్, ఎంపిటిసి ప్రభాకర్ రెడ్డి,సర్పంచ్ దండు నాగభూషన్ రెడ్డి,కాల్వ వెంకట్రామి రెడ్డి, శెట్టిపల్లె లక్ష్మీకర్ రెడ్డి, అమరనాథ రెడ్డి, జయరామిరెడ్డి, కనపర్తి చెన్నారెడ్డి, అజ్మతుల్లా ఖాన్, కొత్తిమీర ప్రసాద్, జావీద్, శ్రీనివాసులు, కో ఆప్షన్ హజరత్ ఖాదర్ వలీ పాల్గొన్నారు.

అన్ని దానాల్లో అన్నదానం మిన్న

విశాలాంధ్ర-రామాపురం : లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో శిబ్యాల గ్రామం,రెడ్డి వారిపల్లి చెందిన బొడ్డిరెడ్డి మహిత, సాయి ప్రతాప్ రెడ్డి (టీవీ9 రిపోర్టర్) దంపతుల కుమార్తె నివ్రితి రెడ్డి మొదటి పుట్టిన రోజు సందర్భంగా వారి ఆర్థిక సౌజన్యంతో రామాపురం మండలం బండపల్లె ప్రేమాలయం వృద్ధాశ్రమం ఆదివారం అన్నదానం నిర్వహించామని అధ్యక్షులు లయన్ షేక్ మహమ్మద్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వృథాశ్రయంలో అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు ఉపయోగపడే ఎన్నో సేవా కార్యక్రమాలు మా లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ద్వారా నిర్వహిస్తున్నామని పేద ప్రజలకు సహాయం చేసే అవకాశం కలగడం భగవంతుడు మానవులకు ఇచ్చిన గొప్ప వరం అని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పుట్టిన రోజు. పెళ్లిరోజు వేడుకలు ఇతర శుభ కార్యాలయాలకు డబ్బులు వృథా చేయకుండా ఇలా ప్రజలకు ఉపయోగపడే సేవ కార్యక్రమాలు చేయాలని కోరారు. పుట్టిన రోజు వేడుకలు జరుపుకుంటున్న నివ్రితి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేశారు. అనంతరం దాత బొడ్డిరెడ్డి మహిత,సాయిప్రతాప్ రెడ్డి (టీవీ9 రిపోర్టర్)లు మాట్లాడుతూ మా కుమార్తె నివ్రితి రెడ్డి మొదటి పుట్టిన రోజు పురస్కరించుకొని ప్రజలకు ఉపయోగపడే సేవ కార్యక్రమాలు నిర్వహించాలనే గొప్ప సంకల్పంతో లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ వారిచే ఆశ్రమంలో మాంసాహార అన్నదానం నిర్వహించారన్నారు. ఆశ్రమం మేనేజర్ సుబ్బయ్య మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ వారు మా ఆశ్రమానికి వచ్చి పలు రకాల సేవలు చేస్తున్నారని అలాగే రాబోయే రోజులలో మా ఆశ్రమానికి ఉపయోగపడే మరెన్నో సేవా కార్యక్రమాలు దాతల సహకారంతో చేయాలని లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ సభ్యులకు, దాత కుటుంబసభ్యులకు మా ఆశ్రమం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి లయన్ షేక్ ఇందాద్ అహమ్మద్,లయన్ బిఎంఆర్ నాగిరెడ్డి ,లయన్ వెంకట చలపతి ఆశ్రమం సిబ్బంది దేవనాథ్ రెడ్డి దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలి

- ప్రధాన కార్యదర్శి మునిగోపాల కృష్ణ డిమాండ్

విశాలాంధ్ర - మదనపల్లె : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పింఛను దారుల సంఘం మదనపల్లె వారి సమావేశం ఆదివారం పట్టణంలోని ఎన్జీవో కార్యాలయ భవనం లో స్థానిక శాఖ అధ్యక్షుడు బి.టీ. నరసింహులు ఆధ్వర్యంలో జరిగింది.ఈ సమావేశంలో నూతన సభ్యులను చేరా రు. ఈ సందర్భంగా అధ్యక్షులు బి.టి. నరసింహులు మాట్లాడుతూ ఆల్ ఇండియా పెన్షనర్స్ డేని పురస్కరించుకుని నవంబర్ 17వ తేదీన 15 మంది వృద్ధ పెన్షనర్లకు సన్మానాలు చేయాలని తీర్మానించారు.అనంతరం ప్రధాన కార్యదర్శి మునిగోపాల కృష్ణ మాట్లాడుతూ పెన్షనర్ల వరల్డ్ మాస పత్రికకు సభ్యులు విరివిగా చందాలు ఇవ్వడం వలన,ఆ పుస్తకం ద్వారా పెన్షనర్ల వివిధ సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఇటీవల ఏ.జీ.ఆఫీసు, అమరావతి, విజయవాడకు పంపిన రీవైజ్డ్ పెన్షన్ ప్రపోజల్స్ మంజూరులో జరుగుతున్న జాప్యంపై చర్చించడం జరిగింది.ఈ సందర్భంగా మునిగోటి శ్రీనివాస శర్మ (నూతనంగా చేరిన సభ్యుడు) మాట్లాడుతూ చిత్తూరులోని జిల్లా ఖజానా శాఖ కార్యాలయాలకు రీవైజ్డ్ పెన్షన్ ప్రపోజల్స్ కు సంబంధిం చిన పీ. పీ.ఓ కాపీలు చేరినట్లు చెప్పారు. అయితే మదనపల్లె గతంలో చిత్తూరు జిల్లా పరిధిలో ఉన్నందున మదనపల్లె పరిసర ప్రాంత పెన్షనర్లకు సంబందించిన పీ.పీ.ఓల మంజూరులో సమస్య తలెత్తిందని చెప్పారు. ప్రస్తుతం మదనపల్లె అన్నమయ్య జిల్లాకు చేరినందున ఈ పీ.పీ.ఓల మంజూరులో కంప్యూటర్ ఆన్లైన్ లో అప్లోడ్ కావడం లేదని,ఆ సమస్య తొలగిన వెంటనే అందరికీ సత్వర న్యాయం జరుగు తుందని చిత్తూరు జిల్లా ఖజానా శాఖ అధికారి తెలిపినట్లు సభ్యులకు తెలిపారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు బీ.టీ. నరసింహులు మాట్లాడుతూ మదనపల్లెలోని ఇతర సోదర సంఘాల సభ్యులు కూడా కలసి వచ్చి ఒకే సంఘంగా కలసి పనిచేస్తే బాగుంటుందని, సంఘటిత పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారమవు తాయన్నారు.ఈ కార్యక్రమంలో మదనపల్లె పరిసర ప్రాంతాల పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

'పులివెందుల -గాలివీడు' ఆర్టీసీ బస్ సర్వీసు ప్రారంభం

విశాలాంధ్ర-గాలివీడు : ఎన్నో ఏళ్ళుగా ప్రజలు పడుతున్న కష్టాలకు ఫుల్ స్టాప్ పడింది. ముఖ్య మంత్రి నియోజకవర్గం నాయకుల చొరవ, ఆయా ప్రాంత ప్రజా ప్రతినిధుల, నాయ కుల కృషి ఆర్టీసీ అధికా రుల స్పందనకు అటు వైఎస్సార్ కడపజిల్లా పులివెందుల, ఇటు శ్రీ సత్యసాయి జిల్లా అన్నమయ్య జిల్లా గాలివీడు మండల ప్రజ లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏళ్ల తరబడి బస్సు సౌకర్యానికి నోచుకోని గ్రామాలకు ఆదివారం నుంచి బస్ సర్వీసు ప్రారంభ మ యింది. గత కొన్నేళ్లుగా పులివెందుల-బత్రే పల్లి-తలుపుల-తూర్పు నడిమిపల్లి-నంబుల పూలకుంట-గాలివీడు మండల కేంద్రానికి ఆర్టీసీ బస్ సౌకర్యం లేదు. దీంతో ఆయా మండలాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రవాణ సౌకర్యం లేక విద్యార్థు లు సైతం చదువులకు ఎన్నో ఏళ్లుగా ప్రజలు పడుతున్న కష్టాలకు ఫులిస్టాఫ్ పడింది.సీఎం ప్రత్యేక చొరవ, ఆర్టీసీ అధికారుల స్పందనకు ఆయా ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో స్వాగతం పలుకుతూ గాలివీడు కు చేరుకున్న బస్సు సర్వీస్‌కు మండల కేంద్రంలోని స్థానికులు, గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు.ముఖ్యమంత్రి కి,ఎంపీ కి,ఎమ్మెల్యే లకి ఆయా ప్రాంత ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. తమ గ్రామాల నుంచి గాలివీడు నుంచి పులివెందుల వయా ఎస్ పి కుంట, తలుపుల,బత్రేపల్లి మీదుగా పులివెందుల వరకు బస్ ను ఏర్పాటు చేయడం పట్ల ఆయా ప్రాంత గ్రామీణ ప్రజలు,ప్రయాణికులు,విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గాలివీడుబస్ చేరుకున్న సందర్భంగా స్థానికులు, వ్యాపారస్తులు పూజ కార్యక్రమంతో పాటు మిఠాయిలు పంచి పెట్టారు.

ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలి: సీపీఐ

విశాలాంధ్ర-గాలివీడు : ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.మహేష్, రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనువాసులు పిలుపు నిచ్చారు. ఆదివారం గాలివీడు మండల కేంద్రంలోని స్థానిక జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో సీపీఐ నాయకులు కృష్ణమూర్తి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్య ప్రజల కష్టాలు గాలికొదిలి కార్పొరేట్ సంస్థలకు సేవచేస్తున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నా జగన్ ప్రభుత్వం ధరలు అదుపు చేయడంలో ఘోరంగా విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికార పార్టీ నాయకులు ఇసుక, మట్టి, గుట్టలు, ప్రభుత్వ భూములను అడ్డగోలుగా ఆక్రమించి దోచుకుతింటున్నారని ఆరోపణలు గుప్పించారు.ఇలాంటి తరుణంలో ప్రజల పక్షాన నిలిచి ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని వారు పునరుద్ఘాటించారు.

ఏకగ్రీవంగా మండల కమిటీ ఎంపిక

గాలివీడు మండల సీపీఐ కార్యదర్శిగా నచ్చు భాస్కర్ యాదవ్, సహాయ కార్యదర్శి లుగా వి.పుల్లయ్య, పి.కృష్ణమూర్తి, కార్యవర్గ సభ్యులు గా రత్నం, గిరి, లోకేష్, మహేష్ బాబు, దీపక్, నాగేంద్ర, 19 మందితో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఇంటింటా సంక్షేమ కాంతులు

విశాలాంధ్ర-చిన్నమండెం : నూతన శకానికి సీఎం జగన్ నాంది పలికారని వైఎస్ఆర్ సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని మండలంలోని కేశాపురం గ్రామంలోని రెడ్డివారిపల్లె, హరిజనవాడ, ముండ్లవా రికోట, గొల్లపల్లెలలో సింగిల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవ నాథరెడ్డితో కలిసి శ్రీకాంత్ రెడ్డి ఇంటింటా తిరిగి పథకాల అమలును వివరిస్తూ, ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ప్రజలతో మమేకమయ్యారు.. సమస్యల పరిష్కారానికి శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. రెవారిపల్లెలో డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు చేపడతామన్నారు. సచివాలయం కాంప్లెక్స్ దగ్గర తాగునీటి పైపులైన్ ఏర్పాటుకు చర్యలు చేపడ తామన్నారు. పారిశుద్ధ్యం మెరుగునకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రెడ్డి వారిపల్లెలో తాగునీటి బోరును శ్రీకాంత్ రెడ్డి, దేవనా థరెడ్డి, గోవర్ధన్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో ప్రజాప్రతినిధులు, వైఎస్సార్సీపీ నాయ కులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గ్యార్మీ పండుగ

- హజరత్ మస్తాన్ వలి దర్గా ప్రార్థనలో రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్

వాల్మీకిపురం : వాల్మీకిపురం లోని హజరత్ మస్తాన్ వాలీ దర్గాలో ఆదివారం మధ్యా హ్నం గ్యార్మీ పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. హజరత్ మహబూబ్ సుభాని వారి జన్మదినాన్ని పురస్క రించుకొని దర్గాలో కమిటీ అధ్యక్షుడు సందానీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవా లలో రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె. ఇక్బాల్ అహ్మద్ ఖాన్ , పీసీసీ కార్యదర్శి ఆఘా మొహియుద్దీన్, వైసీపీ నాయకుడు అబ్దుల్ కలీమ్ తదితరులు అతిథులుగా పాల్గొని చాదర్ లు సమర్పిం చారు. ఈ సందర్భంగా దర్గాలో భక్తి గీతాలను ఆలపించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమాల్లో ముతవల్లీలు అబ్దుల్ అజీమ్ సాహెబ్ , గఫార్ ఖాన్ సాహెబ్, రషీద్ సాహెబ్ , విశ్రాంత ఉపాధ్యాయులు అమీర్ హుస్సేన్, కరీం సాహెబ్, జావాద్ హుస్సేన్, దర్గా కమిటీ సభ్యులు జబ్బర్ సాహెబ్, గౌస్ ఖాన్, తాహిర్ అలీ, జాకీర్ హుస్సేన్ , నాయకులు సైఫు ల్లా, అక్బర్ హుస్సేన్ , హందు, అహమ్మద్ బేగ్ , సాధిక్, షాహిద్ పాల్గొన్నారు.

టిఆర్ఎస్ గెలుపుపై పీలేరులో సంబరాలు

విశాలాంధ్ర-పీలేరు: తెలంగాణ రాష్ట్రంలో మునుగోడు ఉపఎన్నికలో టిఆర్ఎస్, గెలుపుపై పీలేరులో సంబరాలు చేసుకున్నారు. దేశం మొత్తం మునుగోడు ఉప ఎన్నిక ఫలితంపై నరాలు తెగే విధంగా సాగిన పోరులో అక్కడి టిఆర్ఎస్ అభ్యర్థి11.666 ఓటకల మెజారిటీఓట్లతో గెలిపొంది నందుకు పీలేరులోని ఓవీధిలో బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. మీడియాను చూసి మేము హైదరాబాద్ నివాసులం బంధువులు ఇంటికి వచ్చామని, అంతేఅని తెలపడం విశేషం.

ఉపాధి మేట్లకు శిక్షణ

విశాలాంధ్ర-చిన్నమండెం : ఉపాధి హామీ పథకంలో భాగంగా మండల కేంద్రంలో ఎంపీడీఓ దీప్తి ఆధ్వర్యం లో (శ్రమమిత్ర) మేట్లకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా సమయానికి పని ప్రదేశానికి వేతనదారులను తీసుకెళ్లి వారికి మార్కింగ్ ప్రకారం పనిచేయించడం, రోజువారి గరిష్ఠ వేతనం రూ.257 ప్రతి వేతనదారుడికి అందే విధంగా చూడటం మేట్ల బాధ్యత అని వివరించారు. అలాగే ప్రతి రోజు పని ప్రదేశం నుంచి ఎస్ఎంఎంఎస్ యాప్లో అటెండెన్స్ పంపిం చాలన్నారు. అటెండన్స్ పంపని వారికి పేమెం ట్ జరగదన్నారు. ఈ కార్యక్రమంలో ప్లానెట్ అధికారి ఆనంద్, రెస్మా ప్లానర్ నరసింహులు, ఏపీఓ హరిప్రసాద్, జేఈ హరూనాషా, టీఏ మురళి, సీఎల్ఆరు నరసింహులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్‌సి వర్గీకరణకు కృషి

విశాలాంధ్ర-చిన్నమండెం : యువతను, నిరుద్యోగులను చైతన్య వంతులను చేసి ఎస్సీ వర్గీకరణ సాధన కోసం కృషి చేద్దామని ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు సురేంద్రబాబు, శివయ్య పిలుపు నిచ్చారు. మండలం లోని కొత్తమాదిగపల్లెలో ఎంఆర్ పి ఎస్ రాయచోటి నియోపకర ఇన్‌ఛార్జి బండకింద మనోహర్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు గ్రామ స్థాయి నుంచి చదువుకున్న యువత, నిరుద్యోగులు ఉద్యమం లో భాగస్వామ్యమై ఎస్సీ వర్గీకరణ సాధనకు నడుంబిగిద్దామని పేర్కొన్నారు. పిడీత కులాలను, అణగారిన వర్గాలను కలుపుకుని రాజ్యాధికారం దిశగా పయనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా జిల్లాల ఎంఆర్పిఎస్ కన్వీనర్లు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిని నిర్మూలించాలి

విశాలాంధ్ర-పీలేరు: కుష్టు వ్యాధికి బలమైన మందులతో, చికిత్స, నివారణ వుందని, ఇందుకు ప్రజల సహకారం అవసరమని డాక్టర్ రమేష్ రెడ్డి తెలిపారు. ఆదివారం పి.హెచ్.సి. తలుపుల ప్రధాన వైద్యాధికారి రమేష్ రెడ్డి సూచనలిస్తూ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా నవంబర్ 15 వ తేదీ నుండి డిసెంబర్ 5 వ తేది మధ్య కాలంలో శిక్షణ పొందిన ఆశా కార్యకర్తల ద్వారా ఇంటింటి సర్వే కార్యక్రమంలో అనుమానిత కుష్టు వ్యాధి గ్రస్తులనూ కనుగొనే ప్రక్రియ సూక్ష్మ ప్రణాళిక వారిగా మొదలవుతుందని, ప్రజలు వ్యాధి పట్ల)ఉన్న భయాలు, మూఢ నమ్మకాలు, అపోహలు విడనాడి, శరీరంలో ఏ భాగానికైనా ఒకటి లేదా ఎక్కువ ,చిన్నవి లేదా పెద్దవి, పాలిపోయిన, రాగి లేదా ఎరుపు రంగులో ఉండి, మచ్చలపై స్పర్శ, వెంట్రుకలు లేని, చెమట పట్టని మచ్చలు ఉంటే ఇంటింటి సర్వే కార్యక్రమంలోఆశాకార్యకర్తలకు తెలియజేసి,కుష్టు వ్యాధి నిర్మూలనకు సహకరించాలని, కుష్టు వ్యాధి చికిత్స పొందని వ్యాధి గ్రస్తుడి నుండి తుమ్మిన దగ్గిన,మాట్లాడిన,వెలువడే తుంపర్ల ద్వారా ఇతరులకు మైకో బాక్టీరియా లేప్రే క్రిమివల్ల సోకే ఒకదీర్ఘకాలిక అంటువ్యాధి అని,చికిత్స సక్రమంగా తీసుకుంటే వ్యాధి ఏ దశలో వున్నా బహుళ ఔషధ చికిత్సలో పూర్తిగా నయం చేయవచ్చునని,ప్రజలు చక్కటి పరిజ్ఞానంతో అవగాహన కలిగి ఆరోగ్య అధికారులతో సహకరించాలని,అన్ని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర స్థాయిలో ఉచిత చికిత్స లభ్యమగునని డాక్టర్ రమేష్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య,పర్యవేక్షకులు కృష్ణయ్య పాల్గొన్నారు.

భూమికోసం ఇద్దరి వాగ్వాదం

- పట్టా ఉందని ఒకరు.. అనుభవం ఉందని మరొకరు
- రెవెన్యూ అధికారుల రాకతో తాత్కాలిక ఉపశమనం

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు పట్టణం బోడుముల వారిపల్లి పంచాయతీ పరిధిలో భూమి కోసం ఇరువురువాగ్వాదానికి దిగిన సంఘటన ఆదివారం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రహరీ పక్కన చోటుచేసుకుంది. రెవెన్యూ రికార్డులలో ప్రభుత్వ భూమిగా ఉన్న స్థలాన్ని ఎనిమిది సంవత్సరాలుగా తాను అనుభవిస్తున్నట్లు బోడుమల్లువారిపల్లె పంచాయతీ గాండ్ల పల్లె హరిజనవాడకు చెందిన రామానుజులు తెలిపారు. కాగా ఈ భూమి పద్మావతమ్మ కు చెందిన సెటిల్మెంట్ భూమి అని ఆమెనుండి కొనుగోలు చేసి గతంలో వాణిజ్య అవసరాల నిమిత్తం లేఅవుట్ వేసారని అందులో తాము కొనుగోలు చేశామని పీలేరు కు చెందిన నాగిరెడ్డి తెలిపారు. ఈ క్రమంలో ఇటీవల రామానుజులు తన అనుభవంలో ఉన్న భూమిని చదును చేసి గుర్తింపు రాళ్ళను సైతం నాటారు. దీంతో ఆదివారం నాగిరెడ్డి ఈ భూమి తాను కొనుగోలు చేశారంటూ భూమి చుట్టూ కంచె ఏర్పాటు నిమిత్తం రాతి కూసాలను తరలించి కంచె ఏర్పాటు ప్రయత్నం చేశారు. ఈ విషయం తెలుసుకున్న రామాంజులు దళిత సంఘ నాయకుల సుధాకర్, విజయ్ లతో కలిసి కంచె ఏర్పాటు ను అడ్డుకున్నారు. సమస్యను రెవెన్యూ అధికారులకు తెలిపారు. అక్కడికి విచ్చేసిన విఆర్ఓ యోగ ఇరువురికి సంబంధించిన భూమి పత్రాలను తీసుకొని తమకు సమర్పించాలని అనంతరం సర్వే చేసి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సమస్య పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు. దీంతో ఇరువురు అక్కడి నుండి నిష్క్రమించారు. కాగా ప్రభుత్వ భూమిని తనకు కేటాయించాలని రామానుజులు పలుమార్లు స్పందన ద్వారా ఫిర్యాదు చేసినా ఇంతవరకు ఫలితం రాలేదని ఆవేదన చెందారు.